ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కడప
జిల్లా వార్తలు
5
మంగళవారం 13 మే 2025






## అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం తగదు

● కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి


ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

కడప కలెక్టరేట్, మే 12(ఆంధ్రజ్యోతి): అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించక వెంటనే నాణ్యమైన పరిష్కారం చూపాలని కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సభాభవన్‌లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం జరిగింది. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు తమ అర్జీలను కలెక్టర్, జేసీ, అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదు దారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయికి వెళ్లి పరిశీలించాలన్నారు. పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. అంతకు ముందు జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ పీజీఆర్ఎస్ దరఖాస్తులపై ఆయా జిల్లా అధికారులతో సమీక్షించారు.

ఈ సందర్భంగా పెండ్లిమర్రి మండలం కొత్తగిరియం పల్లి వాసి నారాయణ రెడ్డి తన భూమికి ఆనుకుని ఉన్న వంక నుంచి మట్టిని గ్రామ కార్యదర్శి అక్రమంగా అమ్ముకుంటున్నాడని, దీంతో తన పొలంలో ఉన్న కట్టవ వర్షాకాలంలో కుంగిపోయే ప్రమాదం ఉందని ఫిర్యాదు చేశారు. సీకే దిన్నె మండలం నాగిరెడ్డి పల్లికి చెందిన వెంకటలక్ష్మమ్మ తమ పొలానికి కరెంట్ పోల్, ట్రాన్స్ ఫార్మర్ ఇవ్వాలనీ కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు. ఇలా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారుల సమస్యలు తెలుసుకుంటూ, తక్షణ చర్యలకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో విశ్వేశ్వరనాయుడు, జడ్పీ సీఈవో ఓబులమ్మ, జిల్లా అధికారులు నాగేశ్వరరావు, ఎస్డీసీలు శ్రీనివాసులు, వెంకటపతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఫిర్యాదుదారులకు న్యాయం చేయండి : ఎస్పీ


బాధితుల సమస్య అడిగి తెలుసుకుంటున్న ఎస్పీ ఈజీ అశోక్‌కుమార్

కడప క్రైం, మే 12 (ఆంధ్రజ్యోతి): ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన ఫిర్యాదుదారులకు చట్టపరిధిలో న్యాయం చేయాలని ఎస్పీ ఈజీ అశోక్‌కుమార్ పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని పెన్నార్ పోలీసు కాన్ఫరెన్స్ హాలులో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఎస్పీ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలతో ఎస్పీ ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలపై అక్కడికక్కడే సంబంధిత పోలీసు అధికారులకు ఫోను చేసి సదరు ఫిర్యాదులపై చట్టపరంగా చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేశారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు ప్రశాంతంగా తమ సమస్యలను వివరించడానికి పోలీసు సిబ్బంది సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో డీటీసీ డీఎస్పీ అబ్దుల్ కరీం, మహిళా పీఎస్ డీఎస్పీ బాలస్వామిరెడ్డి పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల బరితెగింపు

**వైసీపీ ప్రభుత్వంలో రేషన్ బియ్యం అక్రమ దందా యథేచ్ఛగా సాగింది. రేషన్ బియ్యం వాహనదారులు కార్డుదారుల నుంచి నేరుగా బియ్యం కొనుగోలు చేసి అదే వాహనాల్లో దర్జాగా బ్లాక్ మార్కెట్‌కు తరలించేవారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ వ్యవహారానికి అడ్డుకట్టపడి రేషన్ సక్రమంగా అందుతుందని ప్రజలు భావించారు. కానీ కూటమి ప్రభుత్వంలోనూ రేషన్ డీలర్లు పేదల బియ్యాన్ని కార్డుదారులకు పంపిణీ చేయకుండానే అడ్డదారుల్లో కొల్లగొడుతున్నారు.**

- లాగిన్లు మార్చుతున్న ఘరానా మోసగాళ్లు
- డీఎస్‌వో లాగిన్ పాస్‌వర్డును హ్యాక్ చేస్తున్న అక్రమార్కులు
- రెండు షాపుల్లో బయటపడ్డ అక్రమాలు
- చోద్యం చూస్తున్న సివిల్‌సప్లయ్ అధికారులు
- పక్కదారి పడుతున్న రేషన్ బియ్యం



ప్రొద్దుటూరు, మే 12 (ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వంలో కొందరు ఎమ్మెల్యేలు డీలర్లకు ప్రాధాన్యత ఇచ్చారు. గత వైసీపీ ప్రభుత్వంలో అక్రమంగా దక్కించుకున్న రేషన్ షాపులపై కేసులు పెట్టి తమ అనుయాయులకు వచ్చేలా చేశారు. రేషన్ బియ్యం వాహనాలను పక్కన పెట్టించి నేరుగా డీలర్లే సరుకులు పంచేలా అధికారులను ఆదేశించారు. అధికార పార్టీ నేతల ఒత్తిళ్ల మేరకు కొన్నిచోట్ల రెవెన్యూ సివిల్ సప్లయ్ అధికారులు రేషన్ బియ్యం వాహనాలను, ఎండీయూ ఆపరేటర్లను పక్కన పెట్టారు. దీంతో అధికారం ఉంది కదా అని డీలర్లు పేదలకు సరుకు సక్రమంగా పంచకుండా అక్రమాలకు పాల్పడుతున్నారు.

### లాగిన్లు మార్చుతూ..

రేషన్ బియ్యాన్ని ప్రతి నెలా గడువులోపు కార్డుదారులకు పంపిణీ చేయాలి. కొందరు డీలర్లకు వందలాది కార్డులు ఉన్నాయి. వీరు ఈపోస్ మిషన్ల ద్వారా అక్రమాలకు పాల్పడుతున్నారు. డీలరుకు అలాట్‌మెంట్ చేసిన కార్డులు కాకుండా ఇతర మండలాల్లో రేషన్ సరుకు తీసుకోని కార్డులను గుర్తించి వాటికి గడువు ముగిసే రోజున ఒకేసారి వందల కార్డులు కొట్టి అలాట్‌మెంట్ క్లియర్ చేసుకుంటున్నారు. వీఆర్‌వో నామినీ ద్వారా ఈ అక్రమాలు సాగిస్తున్నారు. ఇలా తమ సరుకును ఆన్‌లైన్‌లో క్లియర్ చేసుకుని బ్లాక్ మార్కెట్‌కు తరలించి సొమ్ముచేసుకుంటున్నారు.

### డీఎస్‌వో లాగిన్ పాస్‌వర్డును హ్యాక్ చేసి..

జిల్లా పౌరసరఫరాల అధికారి లాగిన్ పాస్‌వర్డును ప్రొద్దుటూరులో కొందరు డీలర్లు హ్యాక్ చేసి వాడుతున్నట్లు సమాచారం. గతంలో ఒకతను ప్రొద్దుటూరు సివిల్‌సప్లయ్ డిపార్ట్‌మెంట్‌లో అనధికారికంగా పనిచేస్తూ అక్రమాలకు పాల్పడ్డంతో రెవెన్యూ అధికారులు అతనిని కార్యాలయం నుంచి పంపించి వేశారు. ఆ వ్యక్తికి డీలర్లకు మధ్య మంచి సంబంధాలున్నాయి. ఆ వ్యక్తికి ప్రొద్దుటూరు సివిల్ సప్లయ్ అధికారుల లాగిన్లతో పాటు జిల్లా పౌరసరఫరాల అధికారి లాగిన్ పాస్‌వర్డు తెలుసు. అతనే డీఎస్‌వో లాగిన్ పాస్‌వర్డును వినియోగించుకుని ఏయే మండలాల్లో ఏయే కార్డులకు సరుకు పంపిణీ కాలేదో గుర్తించి వాటిని తనకు అనుకూలమైన డీలర్లకు తెలిపి పెద్ద ఎత్తున నగదు సొమ్ముచేసుకుంటున్నట్లు సమాచారం.

### రెండుషాపుల్లో బయటపడ్డ అక్రమాలు

బద్వేలు, పోరుమామిళ్ల మండలాలకు చెందిన ఏఏవై కార్డుదారులకు ప్రొద్దుటూరులోని 99, 143 నెంబర్ల రేషన్ షాపుల్లో సరుకులు అందజేసినట్లు ఈపోస్ మిషన్లో వీఆర్‌వో నామినీతో నమోదు చేశారు. ఏప్రిల్ 20 తేదీన హౌసింగ్ బోర్డు టీవీఆర్ స్కూలు వద్ద ఉన్న 99 నెంబరు షాపులో 108 ఏఏవై కార్డులకు 3,780 కిలోల బియ్యం అందజేసినట్లు రికార్డ్ అయింది. అమృతనగర్‌కు చెందిన 143 షాపులో 32 ఏఏవై కార్డులకు 1,120 కిలోల బియ్యం, 63 పీహెచ్‌హెచ్ కార్డులకు 126 కిలోల బియ్యం, 189 కిలోల జొన్నలు కొట్టారు. మరో 89 పీహెచ్‌హెచ్ కార్డులకు 644 కిలోల బియ్యం, 261 కిలోల జొన్నలు కొట్టారు. ఒకే రోజున బద్వేలు, పోరుమామిళ్ల మండలాలకు చెందిన ఏఏవై, పీహెచ్‌హెచ్ కార్డుదారులు ప్రొద్దుటూరుకు వచ్చి ఈ షాపుల్లో బియ్యం, జొన్నలు ఎలా తీసుకున్నారో వారే వెల్లడించాలి.

### చోద్యం చూస్తున్న సివిల్ సప్లయ్ అధికారులు

ప్రొద్దుటూరు 99, 143 రేషన్ దుకాణాల్లో సాగిన ఈ అక్రమాల విషయం స్థానిక సివిల్ సప్లయ్ అధికారులకు తెలిసినా చోద్యం చూస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ డీలర్లు అధికార టీడీపీ ఎమ్మెల్యేకు ముఖ్యమైన వ్యక్తులు కావడంతో వీరిపై చర్యలకు అధికారులు వెనుకాడుతున్నారు. అంతేకాకుండా ఏప్రిల్, మే నెలల్లో ప్రొద్దుటూరులో రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా రేషన్ బియ్యం వాహనాలను నిలిపివేసి నేరుగా డీలర్లే సరుకు పంచుతున్నారు. దీంతో కొందరు డీలర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ కార్డుదారులకు రేషన్ పంపిణీ చేయడం లేదనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల అంగన్‌వాడీ వర్కర్లతో ఓ డీలర్ వేలిముద్రలు తీసుకుని సరుకును ఇవ్వకపోవడంతో సీఐటీయూ నేతలు తహశీల్దారు దృష్టికి తెచ్చారు. జిల్లా వ్యాప్తంగా చాలా మంది డీలర్లు ఇదే ధోరణితో ఉన్నారు.

### విచారించి చర్యలు తీసుకుంటాం

99, 143 రేషన్ దుకాణాల్లో అక్రమాల విషయం నా దృష్టికి రాలేదు. సివిల్ సప్లయ్ డీటీ, ఎఫ్ఐలను పంపి రేషన్ దుకాణాలకు సంబంధించిన ఈపోస్ మిషన్ల తనిఖీ చేస్తాం. అందులో ఇతర మండలాల కార్డులను కొట్టి ఉంటే ఆ డీలర్లపై చర్యలు తీసుకుంటాం. ఎవరైనా డీలర్లు అక్రమాలకు పాల్పడితే వారి లైసెన్సును వెంటనే రద్దు చేస్తాం.

- వండాడి గంగయ్య, తహశీల్దారు, ప్రొద్దుటూరు

### 80 బస్తాల రేషన్‌బియ్యం పట్టివేత

ప్రొద్దుటూరు, మే 12 (ఆంధ్రజ్యోతి): ప్రొద్దుటూరు నుంచి ఎర్రగుంట్లకు బొలేరో వాహనంలో ఆదివారం రాత్రి అక్రమంగా తరలిస్తున్న 80 బస్తాల రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లయ్ డీటీ మల్లికార్జున, రూరల్ పోలీసులు కలిసి పట్టుకున్నారు. వీటిని స్థానిక రేషన్ బియ్యం అక్రమ వ్యాపారులు ప్రొద్దుటూరు నుంచి ఎర్రగుంట్ల మీదుగా బెంగళూరుకు తరలిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. రేషన్ బియ్యం బస్తాలతో సహా వాహనాన్ని పోలీసు స్టేషనుకు తరలించారు. డ్రైవరుతో పాటు మరొకరిపై కేసు నమోదు చేసినట్లు సివిల్ సప్లయ్ డిప్యూటీ తహసీల్దారు తెలిపారు.


రేషన్ బియ్యం తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్న సివిల్ సప్లయ్ డీటీ

## ఘనంగా మొలకల పౌర్ణమి వేడుక

సింహాద్రిపురం, మే 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గురిజాల గ్రామంలో సోమవారం మొలకల పౌర్ణమి వేడుకను ఘనంగా నిర్వహించారు. ప్రతి ఏటా వైశాఖ శుద్ధ పౌర్ణమి రోజున ఈ వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీ. పౌర్ణమికి పది రోజులకు ముందు నవ ధాన్యాలు సేకరించి కుండీల్లో పోస్తారు. మొలకెత్తిన వీటిని కుండీలతో సహా పౌర్ణమి రోజున మహిళలు తలలపై పెట్టుకుని బాజా భజంత్రీలతో ఊరేగింపుగా వెళ్తారు. గురిజాలలో అప్పస్వామి ఆలయం నుంచి ఊరేగింపు మొదలైంది. ప్రత్యేకంగా అలంకరించిన గౌరమ్మ దేవత ప్రతిమను కుండీలతో పాటు ఊరేగింపులో తీసుకెళ్లారు. గ్రామంలోని అన్ని ఆలయాల వద్దకు వెళ్లి కుండీలను దించి భక్తి శ్రద్ధలతో కాయ, కర్పూరం సమర్పించారు. ఈ యేడు పంటలు బాగా పండాలని, పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని ప్రార్థించారు. మండలంలో చెర్లోపల్లి, బలపనూరు, కడపనాగయ్యపల్లి గ్రామాల్లోనూ పౌర్ణమి వేడుకలు నిర్వహించారు.


గురిజాల అప్పస్వామి ఆలయంలో మొలకల కుండీలతో మహిళలు

## లంచం కోసం వేధిస్తున్నారు

● పోలీసులపై క్రికెట్ బుకీ ఆరోపణలు ● సోషల్ మీడియాలో పోస్టు

ప్రొద్దుటూరు, మే 12 (ఆంధ్రజ్యోతి): ప్రొద్దుటూరు రూరల్ పోలీసు స్టేషన్లో పనిచేస్తున్న ఇద్దరు కానిస్టేబుళ్లు తనను లంచం కోసం వేధిస్తున్నారంటూ దొరసానిపల్లెకు చెందిన క్రికెట్ బుకీ సోమల లక్ష్మీ నరసింహ ఆరోపణలు చేస్తూ వీడియోను విడుదల చేశారు. ఈ వీడియోలో ఎస్పీ, ప్రొద్దుటూరు డీఎస్పీలకు ఫిర్యాదు చేస్తూ వివరాలు వెల్లడించారు. తాను తెలిసో తెలియక క్రికెట్ బెట్టింగ్‌లు ఆన్‌లైన్‌లో ఆడేవాడినని అన్నారు. సిద్దారెడ్డి అనే కానిస్టేబుల్ తనను పట్టుకుని కేసులు పెడతామని బెదిరించాడని, సబ్‌జైలుకు పంపకుండా ఉండాలంటే లక్ష రూపాయలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేశాడన్నారు. దీంతో అతనికి లక్ష రూపాయలు ఇచ్చానన్నారు. స్టేషన్లో అన్ని విధాల సహాయ పడతానని చెప్పాడన్నారు. స్టేషన్ దగ్గరకు వెళ్లాక రాజ్‌కుమార్ అనే కానిస్టేబుల్ కూడా తన దగ్గర లక్ష రూపాయలు లంచం తీసుకున్నాడన్నారు. సహాయం చేస్తామని చెప్పి రెండుమూడు రోజులు స్టేషను దగ్గరకు తిప్పుకుని ఎస్ఐ సారుకు డబ్బు సెట్ చేయాలని కానిస్టేబుల్స్ ఇద్దరూ ఒత్తిడి చేశారన్నారు. తన దగ్గర కిడ్నీలు తప్ప మరేమి లేవని చంపుతారేమో ఇక్కడే చంపండని చెప్పానని ఆ వీడియోలో పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై రూరల్ ఎస్ఐ అరుణ్‌రెడ్డిని వివరణ కోరగా నరసింహ ఆరోపణలలో వాస్తవం లేదన్నారు. అతను పేకాటతో పాటు బెట్టింగ్ కూడా నిర్వహిస్తున్నాడని ఆ సమాచారంతోనే అతడని స్టేషన్‌కు పిలిపించామన్నారు. అతని వద్ద ఎవ్వరూ డబ్బులు తీసుకోలేదన్నారు.

### అదానీ గ్రీన్ ఎనర్జీకి 191.64 ఎకరాలు కేటాయింపు

కడప, మే 12 (ఆంధ్రజ్యోతి): కొండాపురం మండలంలో అదానీ గ్రీన్ ఎనర్జీ ఆధ్వర్యంలో నెలకొల్పనున్న పంప్‌డ్ హైడ్రో స్టోరేజీ పవర్ ప్రాజెక్టుకు కె.బొమ్మేపల్లె గ్రామంలో 191.64 ఎకరాలు కేటాయిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ గ్రామంలోని సర్వే నంబర్లు 307లో 150 ఎకరాలు, 308లో 41.64 ఎకరాలు కేటాయించింది. ఏడాదికి ఎకరాకు రూ.31 వేలు వంతున అదాని గ్రీన్ ఎనర్జీ ప్రభుత్వానికి లీజు ధరగా చెల్లించాల్సి ఉంది. ఈ మేరకు రెవెన్యూ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జి.జయలక్ష్మి ఉత్తర్వులు జారీ చేశారు.


పుష్కరిణిలో కడప రాయుడి తెప్పోత్సవం

## అలలపై విహరించిన కోనేటిరాయుడు

కడప కల్చరల్, మే 12 (ఆంధ్రజ్యోతి): తిరుమల తొలిగడప దేవునికడపలోని లక్ష్మీవేంకటేశ్వర స్వామివారి ఆలయ తెప్పోత్సవాలలో భాగంగా సోమవారం కోనేటి రాయుడు పుష్కరిణి అలలపై విహరించారు. పండు వెన్నెలలో సాయంత్రం 6 నుంచి 8 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత స్వామివారు తెప్పపై కొలువుదీరి పుష్కరిణిలో 7 ప్రదక్షిణలు గావించారు. ఆ దృశ్యాలను కనులారా వీక్షించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో పుష్కరిణి వద్దకు చేరుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణమోహన్, రఘునందన్, తరుణ్, క్రిష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి రక్షణగా ఉన్నా.. నా భూమికి రక్షణ లేదు...

● సైనికుడి ఆవేదన


సైనికుడు మోహన్

రామసముద్రం, మే 12 (ఆంధ్రజ్యోతి): దేశ ప్రజలతో పాటు భూభాగ రక్షణ కోసం దేశ సరిహద్దులో ముష్కరులతో పోరాడుతూ దేశానికి రక్షణ కల్పిస్తున్న తన భూమికి రక్షణ లేకుండాపోతోందని ఓ సైనికుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ఈ విషయమై పలుమార్లు స్థానిక తహసీల్దార్, పోలీసులకు విన్నవించుకున్నా ఫలితం లేకపోవడంతో రెండు రోజుల క్రితం ఆ సైనికుడు సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఓ వీడియో వైరల్‌గా మారి సీఎం పేషీ వరకు వెళ్లినట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించి సైనికుడు మోహన్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. రామసముద్రం మండలం చిట్టెంవారిపల్లెకు చెందిన కృష్ణప్పకు ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు బెంగళూరులోని ఓ ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తుండగా రెండవ కుమారుడు మోహన్ భరత్ ఆర్మీలో చేరి అస్సాం బార్డర్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. ఇదిలా ఉండగా కృష్ణప్పకు చిట్టెంవారిపల్లెలో సర్వే నెంబరు 203/3లో 57 సెంట్ల భూమి ఉంది.


భూతగాదా విషయమై మోహన్ కుటుంబ సభ్యులపై దౌర్జన్యం చేస్తున్న గ్రామస్థుడు (ఫైల్‌ఫోటో)


కృష్ణప్ప స్థలంలో ఉన్న పందిరిని ఎక్స్‌కవేటర్‌తో తొలగిస్తున్న గ్రామస్థులు (ఫైల్‌ఫోటో)

కృష్ణప్ప తన భూమిలోనే పందిరి వేసుకున్నాడు. అయితే ఆరునెలల క్రితం కొందరు గ్రామస్థులు ఊరికి దారి కావాలని కృష్ణప్ప వేసుకున్న పందిరి తొలగించారు. ఈ విషయమై కృష్ణప్పకు, గ్రామస్థులకు మధ్య తగాదా నెలకొంది. విషయం తెలుసుకున్న సైనికుడు మోహన్ నాలుగు నెలల ముందు సెలవుపై ఇక్కడికి వచ్చి తహసీల్దార్, పోలీసులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోవడంతో హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. కృష్ణప్పకే ఆ భూమి అప్పగించాలని రెండు నెలల ముందు కోర్టు ఆదేశాలు ఇచ్చినట్లు మోహన్ తెలిపారు. అయితే గ్రామస్థులు భూసర్వేను అడ్డుకోవడంతో తన కుటుంబ సభ్యులపై కొడవలితో దాడికి దిగారని వాపోయాడు. ప్రస్తుతం తాను అస్సాం బార్డర్‌లో విధుల్లో ఉన్నానని, ఇక్కడికి వచ్చే పరిస్థితి లేదని గ్రామస్థులను ఎదిరించే ధైర్యం లేక తన తండ్రి నిస్సహాయ స్థితిలో ఉన్నాడని ఆవేదన వ్యక్తం చేశాడు. తనకు న్యాయం చేయాలని సోషల్ మీడియాలో వీడియో పోస్ట్ చేసినట్లు మోహన్ పేర్కొన్నారు. కాగా ఈ విషయమై శనివారం తహసీల్దార్ గ్రామానికి వచ్చి విచారించి ఇరువర్గాల వారు సోమవారం కలెక్టర్‌ను కలవాలని చెప్పడంతో వారు సోమవారం కలెక్టర్‌ను కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాధితుడితో మాట్లాడుతూ తొలగించిన పందిరిని తిరిగి నిర్మించుకోవాలని, భూ సర్వే విషయం కోర్టు పరిధిలో ఉంది కాబట్టి కోర్టులోనే ఆ సమస్యను పరిష్కరించుకోవాలని చెప్పినట్లు బాధితుడు కృష్ణప్ప 'ఆంధ్రజ్యోతి'కి తెలిపారు.

## రెడ్డెమ్మ అమ్మవారి విగ్రహ పునఃప్రతిష్ఠ

● నేటి నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు


రెడ్డెమ్మకొండలో నూతనంగా నిర్మించిన అమ్మవారి ఆలయం

గుర్రంకొండ, మే 12 (ఆంధ్రజ్యోతి): గుర్రంకొండ మండలం చెర్లోపల్లె రెడ్డెమ్మ కొండ ఆలయంలో అమ్మవారి విగ్రహ పునఃప్రతిష్ఠకు దేవదాయశాఖ అధికారులు సర్వం సిద్ధం చేశారు. నూతన ఆలయ నిర్మాణ పనుల్లో భాగంగా అమ్మవారి ఆలయాన్ని మూడేళ్ల క్రితం తొలగించారు. అమ్మవారి ఆలయ నిర్మాణానికి దేవదాయశాఖ నుంచి రూ.1.50 కోట్లు నిధులు మంజూరు కావడంతో ఏడాదికిపైగా కళాకారులు, కూలీలు, శిల్పులు రాత్రింబవళ్లు పనులు చేసి ఆలయాన్ని పూర్తిగా రాతితో అత్యంత సుందరంగా నిర్మించారు. ఆలయ నిర్మాణం పూర్తయి ఏడాది కావస్తున్నా ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠకు పలుమార్లు అధికారులు ముహూర్తం ఖరారు చేసినా వాయిదాలు పడ్డాయి. దీంతో అధికారులు అమ్మవారి విగ్రహాన్ని పునఃప్రతిష్ఠించడానికి దేవదాయశాఖ నుంచి అనుమతి తీసుకున్నారు. కాగా అమ్మవారి ఆలయం పునర్నిర్మాణంలో భాగంగా మూడేళ్లకు పైగా అమ్మవారు ఓ గదిలో భక్తులకు దర్శనమిస్తున్నారు. ఆలయ నిర్మాణం పూర్తి కావడంతో అమ్మవారిని యథాస్థానంలో పునఃప్రతిష్ఠించనున్నారు. దీంతో అమ్మవారు రెండు రోజుల తరువాత గర్భగుడిలో భక్తులకు దర్శనభాగ్యం కల్పించనున్నారు. మంగళవారం నుంచి మూడు రోజుల పాటు అమ్మవారి విగ్రహ పునఃప్రతిష్ఠ కార్యక్రమాలు జరగనున్నాయి. కార్యక్రమాల్లో భాగంగా ఈనెల 13వ తేదీ మంగళవారం ఉదయం మాతృకాపూజనం, పంచగవ్య ప్రాశనం, కలశస్థాపన, నవగ్రహ, మహామంగళహారతి, సాయంత్రం ప్రదోషపూజ, మృత్సంగ్రహణం, అగ్నిప్రతిష్ఠ, గణపతిహోమం, మహామంగళహారతి ఉంటాయన్నారు. 14వ తేదీ ప్రాతఃకాలపూజ, దేవతా ఉత్థాపనం, పంచామృతస్నపనం, యంత్రప్రతిష్ఠ, సాయంత్రం మహాస్నపనము, చతుర్వేద స్వస్తి, తీర్థ ప్రసాదాలు ఉంటాయన్నారు. 15వ తేదీ ఉదయం విగ్రహ పునఃప్రతిష్ఠ, ప్రతిష్ఠాహోమం, ప్రాణప్రతిష్ఠ, కళాన్యాసం, మహామంగళహారతి, సర్వదర్శనం, మహాపూర్ణాహుతి తదితర కార్యక్రమాలు ఉంటాయి.

## వైభవంగా శ్రీహరి కల్యాణం

● తరించిన తాళ్లపాక.. పులకించిన భక్తకోటి



ప్రత్యేక అలంకరణలో శ్రీవారు

రాజంపేట, మే 12 (ఆంధ్రజ్యోతి): అన్నమయ్య 617వ జయంతి ఉత్సవాల్లో భాగంగా సోమవారం తాళ్లపాక గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీవారి కల్యాణం వైభవంగా నిర్వహించారు. తిరుమల నుంచి విచ్చేసిన వేదపండితులు స్వామివారిని ప్రత్యేక అలంకరణలో తీర్చిదిద్ది అన్నమయ్య ధ్యానమందిర ప్రాంగణంలో ఉన్న కల్యాణవేదికపై కూర్చొబెట్టి సంప్రదాయబద్ధంగా కల్యాణాన్ని నిర్వహించారు. ఈ కల్యాణ మహోత్సంలో అన్నమయ్య జిల్లా టీడీపీ అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు, అన్నమయ్య జిల్లా బీజేపీ పార్లమెంట్ అధ్యక్షుడు సాయిలోకేశ్ దంపతులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతుగుంట రమేష్‌నాయుడు, ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, భీమిశెట్టి వెంకటేశ్వరరావు, ఉద్దండం సుబ్రమణ్యం, జవ్వాజి అదృష్టదీపుడు, జవ్వాజి మోహన్‌రావు, న్యాయవాది సురేష్‌రాజు, కొత్తపల్లె రమణయ్య, కనికిరెడ్డి రామచంద్రారెడ్డి, తాళ్లపాక ఆలయ ఇన్‌స్పెక్టర్ బాలాజీ, అన్నమయ్య ఉత్సవాల ప్రోగ్రాం కో ఆర్డినేటర్ లత, సీనియర్ అసిస్టెంట్ హేమలత పాల్గొన్నారు.

### ప్రారంభమైన అన్నమయ్య జయంతి ఉత్సవాలు

రాజంపేట టౌన్, మే 12 (ఆంధ్రజ్యోతి): పదకవితా పితామహుడు అన్నమయ్య 617వ జయంతి మహోత్సవాలు తాళ్లపాక గ్రామంలో సోమవారం టీటీడీ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. తాళ్లపాక ధ్యానమందిరంలోని అన్నమయ్య మూలవిరాట్‌కు వేదపండితులు ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం అన్నమయ్యను వివిధ రకాల పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. అనంతరం తాళ్లపాక ధ్యానమందిరం ప్రాంగణంలో అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు గోష్ఠిగానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు చేసిన కోలాటం నృత్య ప్రదర్శనలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.



శ్రీవారి కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

# తాళ్లపాకపై టీటీడీ శీతకన్ను

● అన్నమయ్య స్వగ్రామాన్ని పట్టించుకోని వైనం
● హరికథ, బుర్రకథలకే పరిమితమైన జయంతి, వర్ధంతి ఉత్సవాలు
● 108 అడుగుల అన్నమయ్య విగ్రహం వద్ద అభివృద్ధి కనుమరుగు
● కూలడానికి సిద్ధంగా అన్నమయ్య ధ్యానమందిరం

**తాళ్లపాక అన్నమాచార్యులవారి 617వ జయంతి ఉత్సవాలు సోమవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా తాళ్లపాక అభివృద్ధిపై ప్రధానంగా చర్చ జరుగుతోంది. ఇక్కడ కనీస అభివృద్ధి చేయకపోవడం పట్ల తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 600వ జయంతి ఉత్సవాల తరువాత తాళ్లపాక గ్రామాన్ని టీటీడీ పూర్తిగా పట్టించుకోవడం లేదు. గత జగన్ ప్రభుత్వంలో కూడా ఇక్కడ అభివృద్ధి గురించి పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు ఆధ్వర్యంలో నియమితులైన అన్నమాచార్య ప్రాజెక్టు ప్రత్యేక అధికారి మేడసాని మోహన్ ఇటీవల తాళ్లపాక గ్రామాన్ని పరిశీలించారు. ఈ గ్రామ అభివృద్ధిపై దృష్టి పెడతామని, అన్నమయ్య జయంతి ఉత్సవాలకు పూర్వవైభవం తీసుకువస్తానని, అన్నమయ్య కీర్తిని తిరిగి చాటిచెబుదామని గ్రామస్థులకు హామీ ఇవ్వడంతో కూటమి ప్రభుత్వంపై ఆశలు చిగురించాయి.**



అభివృద్ధికి నోచుకోని తాళ్లపాక గ్రామం



శిథిలావస్థలో ఉన్న అన్నమయ్య ధ్యానమందిరం



అన్నమయ్య ధ్యానమందిరంలో పెచ్చులూడుతున్న స్లాబు.. దెబ్బతిన్న బండపరుపు

రాజంపేట, మే 12 (ఆంధ్రజ్యోతి): రాజంపేట పట్టణానికి అల్లంతదూరంలో ఉత్తర దిశన తాళ్లపాక గ్రామం ఉంది. జిల్లాకు అన్నమయ్య పేరు పెట్టారే తప్ప స్వగ్రామమైన తాళ్లపాకలో అభివృద్ధి జరగలేదు. అన్నమయ్య 108 అడుగుల విగ్రహం వద్ద కొత్తగా నూతన ఆలయాన్ని ఏర్పాటు చేశారు తప్ప అక్కడ కనీసం పాదచారులు తిరగడానికి కూడా ట్రాక్ ఏర్పాటు చేయలేదు. తిరిగి కంపచెట్లు అలముకుంటున్నాయి.

తాళ్లపాకలో అన్నమయ్య వంశీయులు ఒక్కరు కూడా లేరు. కారణం.. వారు ఏనాడో గ్రామాన్ని విడిచి వెళ్లిపోయారు. వారు పుట్టకొకరు.. గుట్టకొకరు అన్న చందంగా ఎక్కడికెక్కడికో వెళ్లి జీవనం సాగిస్తున్నారు. ఈ పరంపరలో దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి హయాంలో ఈ గ్రామాన్ని గుర్తించడం, 108 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా 11 రోజుల పాటు 600వ జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించి థీంపార్క్‌ను ఏర్పాటు చేశారు. ఆ తరువాత ఈ గ్రామాన్ని గురించి పట్టించుకున్నవారు లేరు.

● తాళ్లపాకలో వారి పూర్వీకులున్న ప్రాంతంలో అన్నమయ్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఆ విగ్రహం ఉన్న ప్రాంతంలో ఇప్పటికీ పగిలిపోయిన బండలు, నెర్రెలుబారిన సిమెంటు, అపరిశుభ్రమైన వాతావరణం కనిపిస్తుంది. అయినా ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదు.

● 2008 మే 23వ తేదీన అన్నమయ్య విగ్రహావిష్కరణలో నాటి ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి ఎన్నో హామీలు గుప్పించారు. అందులో ప్రధానంగా గ్రామంలో అన్నమయ్యకి సంకీర్తన ప్రతిరోజూ వినబడేటట్లు ఏకంగా సంగీత కళాశాలను ఏర్పాటు చేస్తామని చెప్పారు. సంగీత కళాశాల సరికదా.. ఉన్న ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలను కూడా అభివృద్ధి చేయలేకపోయారు.

● గ్రామంలో ప్రధానమైనది అన్నమయ్య ధ్యానమందిరం. ఈ ధ్యానమందిరం కూలిపోయే దుస్థితికి చేరుకుంది. పైపెచ్చులు ఊడి కిందపడి స్లాబు కడ్డీలు కనిపిస్తున్నా పట్టించుకునేవారు లేరు. ఇక్కడ యాత్రికుల విశ్రాంతి గదులు, టాయిలెట్లు కూడా లేవు. చుట్టూ పిచ్చిమొక్కలు పెరిగినా ఎవరూ పట్టించుకోవడంలేదు. ఇక గ్రామంలో ఏర్పాటు చేసిన అతి చిన్న కళ్యాణ మండపం పెద్దగా ఉపయోగపడే పరిస్థితిలో లేదు.

● గ్రామంలో ఉన్న రెండు చెరువులను పునఃరుద్ధరిస్తామని, ఆధ్యాత్మికత ఉట్టిపడే రీతిలో చెరువుల వెంబడి మైకులు ఏర్పాటు చేసి, అన్నమయ్య సంకీర్తనలు వినిపిస్తామని చెప్పిన హామీలు హామీలుగానే మిగిలిపోయాయి.

● అన్నమయ్య గ్రామ ముఖద్వారం కడప-చెన్నై ప్రధాన రహదారి నుండి చెరువు కట్ట మీదుగా గ్రామానికి డబుల్ రోడ్డు ఏర్పాటు చేస్తామని, రోడ్డుకు డివైండర్లు ఏర్పాటు చేసి ఈ ప్రాంతాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని చెప్పి ఎన్నో ఏళ్లు గడిచినా దాని ఆనవాళ్లే లేవు.

● గ్రామంలో కోనేరు ఏర్పాటు చేస్తామని, వీధి లైట్లు ఏర్పాటు చేస్తామని, అన్నమయ్య ధ్యానమందిరం, చెన్నకేశవ, సిద్దేశ్వర ఆలయాలను అభివృద్ధి చేస్తామని ఆనాడు వాగ్దానం చేసినా ఇప్పటి పాలకులు పట్టించుకోలేదు.

● అన్నమయ్య 108అడుగుల విగ్రహం వద్ద శ్రీవారి ఆలయాన్ని యేడాది కిందట పూర్తిచేసినా ఇంతవరకు ప్రారంభించలేదు. ఈ విధంగా చెప్పుకుంటూ పోతే తాళ్లపాకలో అభివృద్ధి పూర్తిగా శూన్యమైంది. దీని గురించి స్థానిక నాయకులు ఎన్నోసార్లు టీటీడీ అధికారులకు, ముఖ్యమంత్రికి విన్నవించినా పెడచెవిన పెట్టారు. జిల్లాకు అన్నమయ్య పేరు పెట్టి ఆయన స్వంత ఊరును అభివృద్ధి చేయకపోవడం పట్ల సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. కావున ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తాళ్లపాక అభివృద్ధికి తిరిగి శ్రీకారం చుట్టాలని కోరుకుంటున్నారు.

**శ్రీవారి హుండీలో ఒక్కశాతం తాళ్లపాకకు..**



నేను తాళ్లపాక సర్పంచ్‌ను. అన్నమయ్య జయంతి ఉత్సవాల గురించి నాకు కనీసం ఆహ్వానం కూడా ఇవ్వలేదు. జిల్లాకు అన్నమయ్య పేరు పెట్టడం సంతోషం. అయితే స్వగ్రామం తాళ్లపాకను అభివృద్ధి చేయకుండా జిల్లాకు ఆయన పేరు పెడితే ఏమి ఉపయోగం? తిరుమల రీతిలో తాళ్లపాకను అభివృద్ధి చేయాలి. శ్రీవారి ఆలయంలో హుండీ పెట్టింది అన్నమయ్యే. ఆ హుండీలో వచ్చే ఒక్క శాతం నిధులైనా తాళ్లపాకకు కేటాయించి అభివృద్ధి చేయాలి.

- గౌరీ శంకర్, సర్పంచ్, తాళ్లపాక గ్రామం

**తాళ్లపాక అభివృద్ధిపై సీఎంతో చర్చిస్తా..**



తాళ్లపాక గ్రామ అభివృద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడుతో చర్చిస్తాం. ఖచ్చితంతా తాళ్లపాకకు పూర్వవైభవం తీసుకువస్తాం. ప్రతి రోజు అన్నమయ్య సంకీర్తన గానాన్ని అన్నమయ్య ధ్యానమందిరం వద్ద, 108 అడుగుల విగ్రహం వద్ద వినిపించేటట్లు చేస్తాం. సంగీత కళాశాలను ఏర్పాటు చేయిస్తాం. ధ్యానమందిరాన్ని పునర్నిర్మిస్తాం.

- సాయిలోకేష్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు

## కబ్జా భూమిని కాపాడండి..

● న్యాయం చేయాలని కలెక్టర్‌కు బాధితుడి వేడుకోలు





మదనపల్లె, మే 12(ఆంధ్రజ్యోతి): గుత్తకు ఇచ్చిన మా భూమిని కబ్జా చేయడంతో పాటు అక్కడ అక్రమ కట్టడాలు నిర్మిస్తున్నారని ఓ బాధితుడు కలెక్టర్ చామకూరి శ్రీధర్‌కు ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల దినోత్సవాన్ని పురస్కరించుకుని తమకు జరిగిన అన్యాయాన్ని సోమవారం కలెక్టర్‌కు వివరించారు. మదనపల్లె మండలం చిప్పిలికి చెందిన ఎం.మునివెంకటప్పకు నిమ్మనపల్లె మండలం బండ్లపై గ్రామంలో 3.80ఎకరాల భూమి వుంది. 1972లో ఆయన తండ్రి ఎం.కృష్ణప్పకు ప్రభుత్వం డీకేటీ పట్టా ఇచ్చింది. అప్పటి నుంచి సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న కృష్ణప్ప.. తర్వాత తన తమ్ముడు ఎం.సుబ్బరాయప్ప కుమారుడు ఎం.నరేంద్రకు గుత్తకు ఇచ్చారు. ఈ క్రమంలో కృష్ణప్ప పేరుమీదున్న 3.80ఎకరాల భూమిని నరేంద్ర తన పేరున అక్రమంగా మార్చుకున్నాడు. దీనిపై ప్రశ్నిస్తే తమను ఆ భూమిలోకి రాకుండా అడ్డుకుంటున్నాడని మునివెంకటప్ప ఫిర్యాదులో పేర్కొన్నారు. తనకు జరిగిన అన్యాయంపై నిమ్మనపల్లె తహసీల్దార్‌తో పాటు సబ్‌కలెక్టర్‌కు ఇదివరకే ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదని బాధితుడు వాపోయారు. అలాగే తనపై, తన కుటుంబంపైనా దౌర్జన్యం చేస్తున్నాడని, అతడి నుంచి తమకు ప్రాణహాని కూడా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తన భూమిని కబ్జా చేయడంతో పాటు సమీపంలోని అటవీ, ప్రభుత్వ కుంటపోరంబోకు భూమిని ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నాడని, బోయకొండకు వెళ్లే భక్తులకు అద్దెకు ఇచ్చేందుకు రోడ్డు పక్కన అక్రమంగా నిర్మాణాలు చేస్తున్నా అధికారులు పట్టించుకోలేదని ఆరోపించారు. కబ్జాకు గురైన తన భూమిని ఇప్పించాలని మునివెంకటప్ప కలెక్టర్‌ను కోరారు.

## ఉపాధి బిల్లుల బకాయి రూ.2 కోట్లు

● 100 ఎకరాల్లో గడ్డిపెంపకం
● 260 ఎకరాలలో ఉద్యాన పంటల సాగుకు దరఖాస్తు
● అడిగిన వారందరికీ స్థానికంగా ఉపాధి : ఏపీవో అశోక్‌రెడ్డి



ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

పీలేరు రూరల్, మే 12 (ఆంధ్ర జ్యోతి): ఉపాధి హామీ పథకంలో భాగంగా కూలీలు చేసిన పనులకు పీలేరు మండలంలో సుమారు రూ.2 కోట్లు బకాయిలు చెల్లించాల్సి ఉంది. రెండు నెలలుగా డబ్బులు రాకపోవడంతో కూలీలకు ఇబ్బందులు తప్పడం లేదు. ఈ ఏడాది మార్చి 15వ తేదీ నుంచి ఉపాధి బిల్లుల చెల్లింపు పెండింగ్‌లో ఉంది. మండలంలో జోరుగా ఫారంపాండ్స్, క్యాటిల్ టబ్స్, గడ్డి పెంపకం, ఉద్యానపంటల సాగు, పశువుల షెడ్ల నిర్మాణం వంటి పనులు జరుగుతున్నాయి. పీలేరు మండలంలో ప్రస్తుతం 260 ఫారంపాండ్స్ పనులు చేపట్టగా అందులో ఇప్పటి వరకూ 110 పూర్తి కాగా మరో 150 పనులు జరుగుతున్నాయి. వేసవిలో పశువులకు తాగునీరు అందించుట కోసం 27 క్యాటిల్ టబ్స్ నిర్మాణాన్ని పూర్తి చేశారు. 100 ఎకరాల్లో గడ్డి పెపకం పనులు చేపట్టారు. 260 ఎకరాల్లో ఉద్యాన పంటల సాగు కోసం రైతులు దరఖాస్తు చేసుకున్నారు. ఒక్కో పశువుల షెడ్ రూ.2 లక్షల వ్యయంతో ఇప్పటి వరకూ మండలంలో 45 నిర్మాణాలు పూర్తి కాగా మరో 100 షెడ్ల నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపారు. ఈ ఏడాది మార్చి 15వ తేదీ నుంచి ఉపాధి పనులకు బిల్లులు చెల్లించాల్సి ఉంది. ఇవేకాకుండా మండలంలో జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా పెద్ద ఎత్తున సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయి.

**అడిగిన వారందరికీ స్థానికంగా ఉపాధి..**



పని అడిగిన ప్రతి ఒక్కరికీ స్థానికంగా ఉపాధి పనులు చూపిస్తున్నాము. ఏ ఒక్కరూ స్థానికంగా పనిలేదని అధైర్యపడాల్సిన అవసరం లేదు. ప్రస్తుతం మండలంలో 841 మంది కూలీలు ఉపాధి పనులు చేస్తున్నారు. చేసిన పనులకు బిల్లులు ఆన్‌లైన్ చేశాం, వచ్చిన వెంటనే కూలీల అకౌంట్లలో జమ అవుతాయి.

- అశోక్ రెడ్డి, ఏపీవో

## రోడ్డు ప్రమాదంలో పత్తిగుంటవారిపల్లె వాసి దుర్మరణం



సుధాకర్‌రాజు మృతదేహం

శ్రీకాళహస్తి, మే 12(ఆంధ్రజ్యోతి): తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో పత్తిగుంటవారిపల్లెవాసి దుర్మరణం చెందగా, మరో యువకుడు గాయపడ్డాడు. శ్రీకాళహస్తి రెండో పట్టణ పోలీసులు తెలిపిన వివరాలు... అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం పత్తిగుంటవారిపల్లెకు చెందిన సుధాకర్‌రాజు(27), శ్రీనివాసరాజు వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తుంటారు. రెండు రోజుల క్రితం ద్విచక్ర వాహనంపై తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వచ్చారు. దర్శనానంతరం సోమవారం శ్రీకాళహస్తీశ్వరాలయాన్ని దర్శించుకునేందుకు బయలుదేరారు. ఈక్రమంలో పట్టణ శివార్లలోని అర్ధనారీశ్వరాలయ సమీపంలో పూతలపట్టు - నాయుడుపేట జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనం అదుపు తప్పి పక్కన రక్షణ గోడను ఢీకొట్టారు. ఈ ఘటనలో సుధాకర్‌రాజు దుర్మరణం చెందాడు. శ్రీనివాసరాజు స్వల్పంగా గాయపడ్డాడు. సమాచారం అందుకున్న శ్రీకాళహస్తి 2వ పట్టణ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## టమోటా విలువ ఆధారిత ఉత్పత్తులకు సహకారం ఏదీ?

● రైతు సదస్సులో ప్రశ్నించిన రైతులు



కలికిరి, మే 12 (ఆంధ్రజ్యోతి): స్థానికంగా టమోటా పంట విస్తారంగా పండుతోందని, మార్కెట్‌లో ధరలు లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఈ దశలో టమోటా పండ్లతో విలువ ఆధారిత ఉత్పత్తులు చేపట్టాలని కేవీకే శాస్త్రవేత్తలు పదే పదే చెపుతున్నా అందుకు తగిన సహకారం ఎక్కడుందని పలువురు రైతులు ప్రశ్నించారు. మహానంది వ్యవసాయ కళాశాల విద్యార్థుల క్షేత్ర స్థాయి అభ్యసనను పూర్తి చేసుకున్న సందర్భంగా మర్రికుంటపల్లెలో సోమవారం కేవీకే ఆధ్వర్యంలో రైతు సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేవీకే శాస్త్రవేత్తలు టమోటా పండ్లతో రకరకాల విలువ ఆధారిత ఉత్పత్తులు చేపట్టాలని సూచించడంతో అందుకు సంబంధించిన మౌళిక సదుపాయాలు ఎక్కడున్నాయని రైతులు అసహనం వ్యక్తం చేశారు. అలాంటి ఉత్పత్తులకు సిద్ధంగా వున్నామని కేవీకే సహకరించేందుకు ముందుకు రావాలని కోరారు. కేవీకే కోఆర్డినేటర్ మంజుల మాట్లాడుతూ పురుగు మందుల వాడకాన్ని తగ్గించాలని సూచించారు. కొబ్బరి తోటల్లో సర్పలాకార తెల్లదోమ నివారణకు అంబాజీపేట కొబ్బరి పరిశోధనా కేంద్రం అభివృద్ధి చేసిన మిత్ర పురుగులను విడుదల చేయడం మంచి పరిష్కారమని చెప్పారు. కేవీకే శాస్త్రవేత్తలు సోమశేఖర్ బాబు, శ్రీనివాసులు, మహానంది వ్యవసాయ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ పవన్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ నవీన, స్థానిక పాలిటెక్నిక్ కాలేజీ ప్రిన్సిపాల్ స్వరాజ్యలక్ష్మి, కె.మాధురి పలు సూచనలు చేశారు. అంతకు ముందు ఏర్పాటు చేసిన వ్యవసాయ ప్రదర్శనను కోఆర్డినేటర్ మంజుల ప్రారంభించారు. వ్యవసాయ కళాశాల విద్యార్థులు, ఆర్ ఎస్‌కే సిబ్బంది, పలువురు రైతులు పాల్గొన్నారు.

## అనుమానాస్పదస్థితిలో మహిళ మృతి



మహిళ మృతదేహాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ మహేంద్ర


రామసముద్రం, మే 12(ఆంధ్రజ్యోతి): రామసముద్రం మండలం ఎలకపల్లెలో మహిళ అనుమానాస్పదస్థితిలో మృతి చెందిన సంఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. సీఐ సత్యనారాయణ వివరాల మేరకు.. ఎలకపల్లె సమీపంలోని వ్యవసాయ పొలం వద్ద గుట్టలో ఓ మహిళ(24)ను గుర్తు తెలియని వ్యక్తులు ఆదివారం రాత్రి పెట్రోల్ పోసి నిప్పు పెట్టినట్లు తెలిపారు. మృతి చెందిన మహిళ ఎవరనేది, ఎందుకు చంపారనే వివరాలు త్వరలోనే తెలుసుకుంటామని తెలిపారు. మృతదేహాన్ని శవ పరీక్షల నిమిత్తం పుంగనూరు ప్రభుత్వాస్పత్రికి తరలించినట్లు సీఐ తెలిపారు. మదనపల్లె డీఎస్పీ మహేంద్ర సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. సంఘటనాస్థలం కర్ణాటకకు దగ్గరలో ఉండడంతో ఆంధ్ర సరిహద్దులో ఉన్న కర్ణాటక పోలీస్‌స్టేషన్లకు మృతిచెందిన మహిళ ఫోటో పంపి సమాచారం తెలుసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. స్థానిక వీఆర్వో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు డీఎస్పీ తెలిపారు.

## కారులో సెక్యూరిటీ గార్డు శవం

తిరుచానూరు, మే 12(ఆంధ్రజ్యోతి): తిరుపతి-రేణిగుంట రోడ్డులోని ఓ ప్రయివేట్ విద్యాసంస్థలో సెక్యూరిటీగార్డుగా పనిచేస్తున్న రవీంద్ర(55) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఇతనిది అన్నమయ్యజిల్లా పుల్లంపేట మండలం. శనివారం రూముకు వెళుతున్నానని కళాశాల సిబ్బందికి చెప్పి వెళ్లాడు. సోమవారం విధులకు వచ్చిన అధ్యాపకులు, సిబ్బంది అక్కడ ఓ కారు నుంచి దుర్వాసన రావడంతో లోపలికి చూశారు. రవీంద్ర మృతదేహం కనబడటంతో తిరుచానూరు పోలీసులకు సమాచారమిచ్చారు. ఎస్‌ఐ జగన్నాథరెడ్డి, సిబ్బంది అక్కడకు చేరుకుని మృతదేహాన్ని బయటకు తీశారు. కారులోనే రెండు రోజులు ఉండటంతో మృతదేహం ఉబ్బిపోయింది. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని రుయా మార్చురీకి తరలించినట్లు ఎస్‌ఐ తెలిపారు.


# మూలస్థానం కోసం ఆధిపత్య పోరు!

● పోటాపోటీగా జాతర తేదీలు
● పోలీసు స్టేషను చేరిన మూలస్థానమ్మ జాతర వివాదం
● అయోమయంలో గుండ్లూరు పరిసర ప్రజలు
● సోమవారం తేలని పంచాయితీ



శ్రీ స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంగరవ
07-06-2025వ తేది శనివారం సిద్ధపూజ, జాగారం, రా బయనేని వారిచే శ్రీ మూలస్థానమ్మ వారి హరికథ.
08-06-2025వ తేది ఆదివారం ఉదయం శ్రీ బోనాలు, చాంటినీ బండ్లు, చెక్క భజనలు, పిల్లనగ్రోవి భజనలు, రంగురంగుల విద్యుత్ దీపాలంకరణ.
09-06-2025వ తేది సోమవారం రాత్రి పుష్పపల్ల సేవ, అమ్మవారి ఊరేగింపు.
కావున యావన్మంది భక్తాదులు పాల్గొ
శ్రీశ్రీశ్రీ మూలస్థానమ్మ అమ్మవారి కృపకు పాత్రులు కాగలర కోరుకుంటున్నాము.

ఇద్దరు ధర్మకర్తలు వేర్వేరు తేదీలతో ముద్రించిన జాతర కరపత్రాలు



శ్రీ మూలస్థానమ్మ అమ్మవారి తిరుణాల ఆహ్వా
గుండ్లూరు గ్రామం, కలికిరి మండలం, అన్నమయ్య జిల్లా
కార్యక్రమములు
31-05-2025వ తేది శనివారం శిద్ధపూజ, జాగా రాత్రి బయనేని వారిచే మూలస్థానమ్మ వారి కథ కాలక్షేపము జర
01-06-2025వ తేది ఆదివారము శిల్లుబోం బండ్లు నాగిములు, చెక్కభజనలు, పిల్లనగ్రోవి భజనలు, రంగురంగుల విద్యుత్ దీప
02-06-2025వ తేది సోమవారము పుష్పపల్లకీ, అమ్మవారి ఊ



కలికిరి, మే 12(ఆంధ్రజ్యోతి): అత్యంత పురాతనమైన, ప్రాశస్త్యం కలిగిన గుండ్లూరు మూలస్థానమ్మ అమ్మవారి జాతర వివాదంలో పడింది. ఆలయ ఆధిపత్య పోరుతో చివరికి కలికిరి పోలీసుస్టేషను మెట్లెక్కింది. కలికిరి పోలీసు ఇన్‌స్పెక్టరు రెడ్డిశేఖర్ రెడ్డి ముందు పంచాయితీకి వచ్చింది. ఆలయ నిర్వహణ, జాతర ఏర్పాట్ల విషయంలో రెండు కుటుంబాల ఆధిపత్య పోరు కారణంగా ఐదారు మండలాలకు ప్రసిద్ధి చెందిన అమ్మవారి ప్రాభవం విషయం ప్రశ్నార్థకంగా మారింది. మండలంలోని గుండ్లూరు గ్రామంలో వున్న మూలస్థానమ్మ ఆలయం దశాబ్దాలుగా భక్తుల నీరాజనాలు అందుకుంటోంది. పురాతనమైన ఈ గ్రామ దేవతకు కలకడ రహదారికి పక్కనే ఆలయాన్ని నిర్మించి అన్ని రకాల పూజలు నిర్వహిస్తున్నారు. ఏటా జరిగే అమ్మవారి జాతరకు కలికిరి మండలం నుంచే కాకుండా కేవీ పల్లె, కలకడ, వాల్మీకిపురంతో పాటు దూరప్రాంత ప్రజలు కూడా జాతరకు హాజరయి మొక్కులు చెల్లించుకోవడం ఆనవాయితీగా వుంది. అద్దవారిపల్లెకు చెందిన ఒక కుటుంబీకులు చాలాకాలం పాటు ధర్మకర్తలుగా వేడుకలు జరుపుతున్నారు. ఈ కుటుంబం విడిపోగా అందులో వెంకటేశ్వర రెడ్డి చాలా ఏళ్ళుగా ఆలయం ఆలనాపాలనా చూస్తున్నారు. ఐదేళ్ళ క్రితం ఆయన దాయాది కుటుంబీకులు తమ ఆధ్వర్యంలో జరగాలని పట్టుబట్టడంతో భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలోకి ఆలయ వ్యవహారాలు వెళ్లాయి. ఈ క్రమంలో జూన్ 7 నుంచి అమ్మవారి జాతర జరుపనున్నట్లు భాస్కర్ రెడ్డి కరపత్రాలు పంచేశారు. అయితే గత ఐదేళ్ళుగా ఆలయ నిర్వహణ ఆదాయ వ్యయాలకు సంబంధించిన లెక్కలు తేల్చలేదన్న ఆరోపణలతో వెంకటేశ్వరరెడ్డి మరోవైపు ఈనెల 31 నుంచి జాతర ప్రారంభిస్తున్నట్లు ప్రచారం మొదలుపెట్టారు. వారం పది రోజులుగా స్థానికంగా జరిగిన సర్దుబాటు ప్రయత్నాలు కొలిక్కి రాకపోవడంతో చివరికి వ్యవహారం కలికిరి పోలీసు స్టేషన్‌కు చేరింది. కొన్ని వాయిదాల అనంతరం సీఐ రెడ్డిశేఖర్ రెడ్డి సోమవారం ధర్మకర్తల మధ్య సయోధ్యకు ప్రయత్నించారు. ఇరు వర్గాలను స్టేషన్‌లో కూర్చోబెట్టి సర్దుబాటు ప్రయత్రాలు చేశారు. ఒక దశలో వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలోనే ఈ ఏడాది జాతర జరిగేట్లు ఇరు వర్గాలు అంగీకరించాయి. ఆలయానికి అనుబంధంగా వున్న దుకాణాలను అమ్మవారి పేరుతో మార్పించి నిరాటంకంగా ఆలయ నిర్వహణను చూసుకో వచ్చని ఇరువర్గాలు అంగీకరించారు. అయితే వివాదం ముగిసిందనుకొన్న దశలో మళ్ళీ మెలిక పడింది. స్థానిక గ్రామస్తులతో చర్చించిన అనంతరం తుది నిర్ణయం చెపుతామని సీఐకి హామీ ఇచ్చి వెళ్ళిపోవడంతో కథ మళ్ళీ మొదటికి వచ్చింది. సీఐ రెడ్డిశేఖర్‌రెడ్డి ముందు జరిగిన పంచాయితీలో అద్దవారిపల్లె, గుండ్లూరు మాజీ సర్పంచులు సతీష్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డితో పాటు ధర్మకర్తల కుటుంబీకులు భాస్కర్‌రెడ్డి, పార్వతమ్మ, వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.



పోలీసుస్టేషన్‌లో వాగ్వాదం చేసుకుంటున్న ధర్మకర్తలు

# స్లాట్ బుకింగ్స్.. సక్సెస్

- అనుకున్న సమయానికే రిజిస్ట్రేషన్లు
- అవగాహన కల్పిస్తున్న అధికారులు
- జిల్లాలో అన్ని రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో షురూ
- ఇప్పటికే 2703 వరకు రిజిస్ట్రేషన్లు
- రాబడి రూ.10.30 కోట్లు

కడప, కలెక్టరేట్, మే 12 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం విన్నూత్నంగా తెచ్చిన స్థిరాస్థుల రిజిస్ట్రేషన్ల స్లాట్ బుకింగ్ విధానం జిల్లాలో సక్సెస్‌ఫుల్‌గా సాగుతోంది. ఏప్రిల్ 1న కడప అర్బన్ కార్యాలయంలో స్లాట్ బుకింగ్ విధానం అమలు చేపట్టారు. ఈ విధానంలో రైటర్లకు, ప్రజలకు గందరగోళంగా ఉండేది. కానీ వారి సందేహాలను నివృత్తి చేస్తూ, అవగాహన కల్పిస్తూ డీఐజీ ప్రసాద్, జిల్లా రిజిస్ట్రార్ పీవీఎన్ బాబులు పెద్దఎత్తున కసరత్తు చేశారు. స్లాట్ బుకింగ్‌తో సమయాభావం ఉండదని, అనుకున్న రోజు, అనుకున్న సమయానికి ఏ ఇబ్బందుల్లేకుండా రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చని అవగాహన కల్పిస్తూ.. రిజిస్ట్రేషన్ల కోసం వచ్చేవారిని స్లాట్ బుకింగ్ విధానం వైపు మళ్లించారు.

జిల్లాలో మొదటి ప్రయత్నంలోనే అర్బన్ కార్యాలయంలో స్లాట్ బుకింగ్‌తో రిజిస్ట్రేషన్లు సక్సెస్‌గా సాగడంతో నెల వ్యవధిలో దాదాపు 800పై చిలుకు డాక్యుమెంట్లు జరిగాయి. దీంతో ఈ ప్రక్రియను గత నెల 30వ తేదీ నుంచి జిల్లాలోని 12 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు విస్తరించారు. దీంతో 11వ తేదీ నాటికి అన్ని రిజిస్ట్రేషన్ల కార్యాలయాల పరిధిలో దాదాపు 2706 డాక్యుమెంట్లు జరిగాయి. ఆశాఖ ద్వారా ప్రభుత్వానికి రాబడి రూ.10.30 కోట్లు రెవెన్యూ సాధించింది. దీంతో రిజిస్ట్రేషన్ల కోసం వచ్చేవారు స్లాట్ బుకింగ్ విధానం సూపర్బ్ అంటున్నారు.

**రిజిస్ట్రేషన్ శాఖలో ప్రక్షాళన**

ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్ కార్యాలయాలలో ప్రక్షాళనకు దిగింది. కోట్లాది రూపాయిల విలువైన స్థిరాస్థుల అమ్మకాలు, కొనుగోలు చేసే వినియోగదారులకు రిజిస్ట్రేషన్లు చేసుకునే సమయంలో కార్యాలయాల వద్ద పెద్ద గుంపులతో గందరగోళ వాతావరణం కనిపించేది. లక్షలాది రూపాయిల స్టాంపు డ్యూటీ చెల్లించినప్పటికీ సబ్ రిజిస్ట్రార్‌ల వద్ద పడిగాపులు కాస్తూ వారు అడిగే సవాలక్ష ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలి వచ్చేది. ఈ విధానంపై డాక్యుమెంట్లకు సంబంధించిన సీళ్లు, నకళ్లు, మార్కెట్ వాల్యూ, రిజిస్ట్రేషన్లు అంటూ కొందరూ, విట్నెస్ సంతకాలకు మరి కొందరు, దళారులు మరో వైపు పెద్ద ఎత్తున కార్యాలయాల్లోకి రావడంతో గజి బిజి గందరగోళంగా ఉండేది. కూటమి ప్రభుత్వం ఈ విధానంలో మార్పులు చేస్తూ స్లాట్ బుకింగ్ విధానాన్ని తెచ్చారు. ఈ విధానం ఇపుడు ఇటు ఆశాఖ అధికారులకు, వినియోగదారునికి ఇబ్బందులు లేకుండా సక్సెస్‌గా సాగుతుండడం గమనార్హం.

**స్లాట్ బుకింగ్‌తో... సమయం ఆదా**



జిల్లాలోని 12 సబ్ రిజిస్ట్రేషన్ల కార్యాలయాల్లో స్లాట్ బుకింగ్ విధానం అమలులో ఉంది. ఈ విధానం ద్వారా రిజిస్ట్రేషన్లు జరిగితే స్థిరాస్థుల దారులకు సమయం ఆదా అవుతుంది. అనుకున్న రోజు, అనుకున్న సమయానికే రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చు. ఇప్పటికే జిల్లాలో అన్ని రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సబ్ రిజిస్ట్రార్లు, సిబ్బందితో పాటు రైటర్లు, ప్రజలకు అవగాహన కల్పించాం. దీంతో స్లాట్ బుకింగ్ విధానం విజయవంతంగా సాగుతోంది.

-పీవీఎన్ బాబు, జిల్లా రిజిస్ట్రార్, కడప



జిల్లా రిజిస్ట్రేషన్ కార్యాలయం

**స్లాట్ బుకింగ్ ఉంటేనే రిజిస్ట్రేషన్లు**

గతంలో ఏదైనా స్థిరాస్థులు రిజిస్ట్రేషన్లు చేసుకోవాలంటే ప్రజలకు తిప్పలు తప్పేవి కావు. అన్ని పత్రాలు ఉన్నా అనుకున్న రోజు, సమయానికి రిజిస్ట్రేషన్లు చేసుకునే పరిస్థితి ఉండేది కాదు. గంటలు, రోజుల తరబడి నిరీక్షించాల్సి వచ్చేది. కానీ ఇపుడు అమలు జరుగుతున్న స్లాట్ బుకింగ్ విధానం పాత కాలం నాటి పద్ధతులకు స్వస్థి పలికింది. మన పరిస్థితులు, వెసులు బాటుకు తగ్గట్లుగా ముందుగానే పలానా తేదీన రిజిస్ట్రేషన్ చేసుకోవాలంటే.. నేరుగా స్మార్ట్ ఫోన్‌ల ద్వారా కానీ, ఆన్‌లైన్‌లో స్లాట్ బుకింగ్ చేసుకుంటేనే స్థిరాస్థుల రిజి స్ట్రేషన్లు జరుగుతాయి. ఇష్టమొచ్చినట్లుగా రిజిస్ట్రేషన్ల కోసం వెళితే.. ఎన్ని రోజులైనా ఇంటికి, కార్యాలయానికి తిరగాల్సిందే. రిజిస్ట్రేషన్లు మాత్రం జరగడం అసాధ్యమంటారు.

**సబ్ రిజిస్ట్రార్లకు ఊరట**

రిజిస్ట్రేషన్ల సమయంలో కంట్రోల్ చేసే వారు లేక పోవడం, రెకమెండేషన్లతో సబ్‌రిజిస్ట్రార్లకు ఒత్తిళ్లు ఉండేవి. రిజిస్ట్రేషన్ల కోసం వచ్చే వారు తమ పని త్వరగా ముగించుకొనే క్రమంలో బీపీ, షుగర్ వ్యాధు లున్నాయని, అర్జెంట్‌గా ఇతర రాష్ట్రాలకు, దేశాలకు వెళ్లాలంటూ ఒత్తిళ్లు తెచ్చేవారు. మానవతా దృక్పథంతో ఎవరికైనా సహకరించి రిజిస్ట్రేషన్లు చేస్తే ఆ అధికారులకు అభాండాలు తప్పేవి కావు. అంతే కాకుండా సబ్ రిజిస్ట్రార్లకు అవినీతి ఆరోపణలు అంటగట్టేవారు. అలాంటి ఇబ్బందులను అధిగమించేలా నూతనంగా తెచ్చిన స్లాట్ బుకింగ్ విధానంతో వారు ఊపిరి పీల్చుకుంటున్నారు.

## కుష్ఠు, ఎయిడ్స్‌పై కళాజాత బృందాల ప్రదర్శనలు



కళాజాత బృందాల ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌ఓ

కడప, కలెక్టరేట్, మే 12 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర, జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థల ఆదేశాల మేరకు కుష్ఠు, ఎయిడ్స్ నియంత్రణకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జిల్లాలో కళాజాత బృందాలు ప్రదర్శనలు ఇస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ నాగరాజు తెలిపారు. సోమవారం డీఎం అండ్‌హెచ్‌ఓ కార్యాలయం వద్ద కలెక్టర్ ఆదేశాల మేరకు ఎయిడ్స్‌పై విస్తృత అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన కళాజాత బృందాల ప్రచార కార్యక్రమాన్ని ఆ సంస్థ జిల్లా అధికారి డాక్టర్ నగిలి రవిబాబుతో కలసి డీఎఅండ్‌హెచ్‌ఓ నాగరాజు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 12 నుంచి 31వ తేదీ వరకు జిల్లాలో నిర్దేశించిన ప్రాంతాల్లో కళాజాత బృందాలు 20 ప్రదర్శనలతో ప్రజల్లో అవగాహన కల్పిస్తా యన్నారు. ముఖ్యంగా కుష్ఠు, ఎయిడ్స్, రక్తదానం, సుఖవ్యాధులు, ఐసీటీసీ కౌన్సెలింగ్, క్షయ వ్యాధుల గురించి వీధి నాటకాల ద్వారా ప్రజల్లో అవగా హన కల్పించడం జరుగుతుందన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ వైద్యాధికారులు డాక్టర్ ఉమామహేశ్వరకుమార్, డాక్టర్ రమేష్, డాక్టర్ వెంకటచంద్ర, శశిభూషణరెడ్డి, ఖాజా మొహిద్దీన్, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## చదరంగంలో సత్తా చాటిన కడప క్రీడాకారులు



పతకాలు సాధించిన చెస్ క్రీడాకారులు

కడప స్పోర్ట్స్, మే 12 (ఆంధ్రజ్యోతి): నెల్లూరు జిల్లా కావలిలో ఆర్‌ఎల్ చెస్ అకాడమీ, ఏపీ చెస్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఓపెన్ చదరంగం టోర్నమెంట్‌లో జిల్లా క్రీడాకారులు సత్తా చాటారు. ఇందులో అండర్-15 బాలికల విభాగంలో తేజోమయి ప్రథమ విజేతగా నిలిచారు. అలాగే అండర్-13 బాలికల విభాగంలో లాస్యశ్రీ ప్రథ మస్థానం, అండర్- 13 బాలుర విభాగంలో తరుణ్ ద్వితీయస్థానం, అండర్- 13 బాలుర విభాగంలో రెహ్మాన్ తృతీయస్థానం, అండర్-7 బాలుర విభా గంలో దీక్షిత్, నాల్గవ స్థానం సాధించినట్లు జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి అనీస్ దర్బారీ వెల్లడించారు.

## వైభవంగా అగస్త్యేశ్వరస్వామి రథోత్సవం



ప్రొద్దుటూరు టౌన్, మే 12 (ఆంధ్రజ్యోతి): అగస్త్యేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను పురష్కరించుకుని స్వామి వారి రథోత్సవం వైభవంగా నిర్వహించారు. సోమవారం అగస్త్యేశ్వరస్వామి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, రాజరాజేశ్వరిదేవి అమ్మవారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చనలు నిర్వహించారు. పూజల అనంతరం లోకకల్యాణార్థం గణపతి, నవగ్రహ, రుద్రహోమాలను నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. గంగ, రాజేశ్వరి సమేత అగస్త్యేశ్వరస్వామి ఉత్సవ మూర్తులను సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారు, అమ్మవార్లను రథంపై ఆశీనులను చేసి రథోత్సవం నిర్వహించారు. భక్తుల శివనామస్మరణలతో పురవీధుల్లో స్వామివారి రథోత్సవం కన్నుల పండువగా సాగింది. దారి పొడవునా భక్తులు స్వామివారికి కాయాకర్పూరం సమర్పించి భక్తిశ్రద్ధలతో మొక్కుకున్నారు. రథోత్సవంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆలయ ఈవో రామచంద్రాచార్యులు, ఆలయ సిబ్బంది పర్యవేక్షించారు.

## హంస వాహనంపై నారాపురం వేంకటేశ్వరస్వామి



జమ్మలమడుగు, మే 12 (ఆంధ్రజ్యోతి): జమ్మలమడుగు నారాపురం వేంకటేశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం శ్రీదేవి, భూదేవి సమేత నారాపురం వెంకటేశ్వరస్వామి ఉదయం చిన్నశేషవాహనంపై ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు. ముందుగా పండితులు స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉదయం 10 గంటలకు స్నపన తిరుమంజసం, సాయంత్రం స్వామివారికి వైభవంగా ఊంజల్‌సేవ నిర్వహించారు. అనంతరం హంసవాహనంపై ఊరేగింపు చేశారు. రాత్రి అన్నమాచార్య కీర్తనలు, హరికథ కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా భక్తులు విశేషంగా పూజలు చేసి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.

## కనుల పండువగా చెన్నకేశవస్వామి కల్యాణం





చెన్నకేశవస్వామి కల్యాణోత్సవాన్ని తిలకిస్తున్న భక్తులు

ప్రొద్దుటూరు టౌన్, మే 12 (ఆంధ్రజ్యోతి): స్థానిక పాత మార్కెట్‌లోని మహాలక్ష్మి సమేత చెన్నకేశవస్వామి కల్యాణం కనుల పండువగా నిర్వహించారు. ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం మొదటిరోజు స్వామివారి కల్యాణం నిర్వహించారు. ఉదయం స్వామివారికి, అమ్మవారికి విశేష పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవస్వామి ఉత్సవ మూర్తులను శోభాయమానంగా అలంకరించి కల్యాణ వేదికపై ఆశీనులను చేశారు. వేద పండితులు సుముహూర్తంలో మంగళవాయిద్యాలు, వేద మంత్రోచ్చారణల మధ్య స్వామివారి కల్యాణం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## వాట్సాప్ చాట్ ద్వారా ఎల్ఐసీ ప్రీమియం చెల్లింపు



ఎల్ఐసీ కడప సీనియర్ డివిజనల్ మేనేజర్ రవికుమార్

కడప సెవెన్ రోడ్స్, మే 12 (ఆంధ్రజ్యోతి): వాట్సప్ చాట్ ద్వారా ఎల్ఐసీ పాలసీ ప్రీమియం చెల్లింపు సౌకర్యం మే 9 నుంచి అందుబటులోకి వచ్చిందని కడప సీనియర్ డివిజనల్ మేనేజర్ జీకేఆర్‌వీ రవికుమార్ తెలిపారు. ప్రతిరోజు మూడు లక్షల మంది ఆన్‌లైన్ సేవలు వినియోగించుకుంటున్నారన్నారు. ఇపుడు ఈవాట్సప్ చాట్ సౌకర్యం అదనంగా అందుబాటులోకి రావడంతో పాలసీదారులు ఎల్ఐసీ ఆఫీసులకు వెళ్లాల్సిన పని లేకుండా వారి పాలసీపై ప్రీమియంలు చెల్లించవచ్చన్నారు. 8976862090 వాట్సప్ నెంబర్‌కి హాయ్ అని మెసేజ్ చేస్తే పాలసీలపై చెల్లించాల్సిన ప్రీమియం వివరాలు తెలుస్తాయ న్నారు. ఇదే కాకుండా ఎల్ఐసీకి సంబంధించిన మరో 14 సేవల వివరాలు తెలుసుకోవచ్చని తెలిపారు.

## పాఠశాల పునఃవ్యవస్థీకరణ, బదిలీల విధానం అస్తవ్యస్తం



ధర్నా కార్యక్రమంలో మాట్లాడుతున్న బి.లక్ష్మీరాజా

కడప ఎడ్యుకేషన్, మే 12 (ఆంధ్రజ్యోతి): విద్యాశాఖ చేపడుతున్న పాఠశాలల పునఃవ్యవస్థీకరణ, బదిలీలు, పదోన్నతుల ప్రక్రియ అస్తవ్యస్తంగా తయారైందని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీరాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్‌బాబు ఆరోపించారు. ఇందుకు నిరసనగా సోమవారం డీఈఓ కార్యాలయం ఎదుట ఆ సంఘం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల అండదండలతో అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం వారి సమస్యలను విస్మరించడం తగదన్నారు. సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే ఈనెల 15వ తేదీ చలో విజయవాడ కార్యక్రమాన్ని చేపట్టి విద్యాభవన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఎంపీఎఫ్ నాయకుడు వెంకటరమణ ధర్నాకు మద్దతు తెలిపి ప్రసంగించారు. యూటీఎఫ్ జిల్లా కార్యదర్శులు సీవీ రమణ, ఎస్.ఎజాస్ అహ్మద్, పి.మురళీ కృష్ణ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డి.కృష్ణారెడ్డి, డి.రూతు ఆరోగ్యమేరి, జిల్లా కార్యవర్గ సభ్యులు బి.చంద్రశేఖర్, ఎస్.దేవానదం, జి.గోపీ నాథ్, కరీముల్లా, హిఫాజతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## కారు ఢీ.. వృద్ధుడు మృతి



గురివిరెడ్డి మృతదేహం

చాపాడు, మే 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని విశ్వనాథపురం వద్ద జాతీయ రహదారిపై సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో మార్తల గురివిరెడ్డి (64) మృతి చెందాడు. పోలీసుల వివరాల మేరకు.. దువ్వూరు మండలం గుడిపాడు గ్రామానికి చెందిన గురివిరెడ్డి విశ్వనాథపురం ఆంజనేయస్వామి దేవాలయంలో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. తెల్లవారుజామున బహిర్భూమి కోసం పొలాల్లోకి వెళ్లి.. తిరిగి వస్తూ రోడ్డు దాటుతుండగా ప్రొద్దుటూరు నుంచి మైదుకూరు వైపు వస్తున్న కారు ఢీకొనడంతో మృతి చెందాడు. మృతదేహానికి ప్రొద్దుటూరులోని ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## కొడుకును కొట్టారంటూ కత్తితో తండ్రి దాడి... ఇద్దరికి గాయాలు



రిమ్స్‌లో చికిత్స పొందుతున్న బాబావల్లి

కడప క్రైం, మే 12 (ఆంధ్రజ్యోతి): కడప నగరం బిల్టప్ సర్కిల్ వద్ద ఇద్దరిపై మరో ఇద్దరు వ్యక్తులు కత్తులతో దాడి చేసినట్లు తాలుకా ఎస్ఐ తులసి నాగప్రసాద్ తెలిపారు. కడప లోహియానగర్‌కు చెందిన ఆంజనేయులు కొడుకు ధర్మేంద్రపై ఏఎస్‌ఆర్‌నగర్‌కు చెందిన వరుణ్‌తేజ్, బాబావల్లితో కలిసి ఆదివారం రాత్రి బిల్టప్ సర్కిల్ వద్ద దాడి చేసి కొట్టారు. దీంతో ఆంజనేయులు అతని స్నేహితుడు జ్ఞానేశ్వర్‌తో కలిసి బాబావల్లి, వరుణ్‌తేజ్‌లపై కత్తితో దాడి చేయడంతో వారిరువురు గాయపడ్డారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఆంజనేయులు, జ్ఞానేశ్వర్‌లపై హత్యాయత్నం కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు తెలిపారు.

## గుడి స్థలం ఆక్రమణపై ఫిర్యాదు

సీకేదిన్నె, మే 12 (ఆంధ్రజ్యోతి): గుడిస్థలం ఆక్రమణపై 16వ డివిజన్ ఇందిరానగర్ ప్రజలు కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. ఇందిరానగర్‌లోని నడివీధి గంగమ్మ గుడి నిర్మాణానికి 2008 సంవత్సరంలో మూడున్నర సెంట్ల స్థలం ఇవ్వగా... ఆస్థలాన్ని ఆక్రమించుకుని బంకు ఏర్పాటు చేసుకున్నారు. దీనిపై సోమవారం గ్రామస్థులు కలెక్టర్‌తో పాటు మునిసిపల్ కమిషనర్, సీకేదిన్నె తహసీల్దారు, కమలాపురం ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేశారు. వెంటనే ఆక్రమణలు తొలగించి గుడిస్థలాన్ని కాపాడాలని కోరుతున్నారు.

## వాహనాలు ఢీ.. ఇద్దరికి స్వల్ప గాయాలు

ఒంటిమిట్ట, మే 12 (ఆంధ్రజ్యోతి) : కడప - చెన్నై జాతీయ రహదారిలోని ఇరుకురాళ్ల బోటు వద్ద 3 వాహనాలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో లారీలోని ఒకరికి, కారులోని ఒకరికి స్వల్ప గాయాలయ్యాయి. ఆదివారం అర్ధరాత్రి చెన్నై నుంచి బొగ్గు లోడుతో బళ్లారి వెళుతున్న లారీ ముందు వెళుతున్న లారీని ఢీకొంది. తర్వాత తిరుపతి నుంచి నాగర్‌కర్నూల్ వెళుతున్న కారు ఆగి ఉన్న లారీని ఢీకొంది. ఈ సంఘటనలో గాయపడిన వారిని కడప రిమ్స్‌కు తరలించారు.

## వ్యక్తి అదృశ్యం



కడప క్రైం, మే 12 (ఆంధ్రజ్యోతి): కడప నగరం దుర్గమ్మకాలనీకి చెందిన రవికుమార్ అనే వ్యక్తి అదృశ్యమైనట్లు తాలుకా ఎస్ఐ తాహిర్‌హుసేన్ తెలిపారు. గత నెల 3న రవికుమార్ ఇంటి నుంచి బయటకు వచ్చి అదృశ్యమయ్యాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## 'అటవీ ప్రాంతాల్లో ట్రెక్కింగ్ నిర్వహిస్తే చర్యలు'



మాట్లాడుతున్న ఐఎఫ్ఎస్ జగన్నాథ్‌సింగ్

రాజంపేట టౌన్, మే 12 (ఆంధ్రజ్యోతి) : అటవీ ప్రాంతాల్లో అనధికారికంగా ట్రెక్కింగ్ నిర్వహిస్తే చర్యలు తప్పవని ఐఎఫ్ఎస్ జగన్నాథ్‌సింగ్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని డీఎఫ్‌వో కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కొందరు సోషల్ మీడియా, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్, టెలిగ్రామ్ వేదికల ద్వారా అనధికారిక కార్యక్రమాలు, ప్రచారాలు నిర్వహిస్తున్నారన్నారు. అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న సోషల్ మీడియా నిర్వాహకులు సోమశేఖర్, ప్రదీప్, లిఖిత్‌లపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా తలకోన అటవీ ప్రాంతంలో 9 మంది అక్రమంగా ప్రవేశించారని తెలిపారు. గుర్తించిన అటవీ సిబ్బంది వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి క్యాంపింగ్ సామగ్రి, వంట పాత్రలు, మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ట్రెక్కింగ్ పేరుతో అటవీ ప్రాంతంలోకి అనధికారికంగా రాకూడదని హెచ్చరించారు.

## పులివెందుల సమస్యలు పరిష్కరించండి


- మంత్రి నారా లోకేశ్‌కు బీటెక్ రవి విన్నపం



పులివెందుల, మే 12 (ఆంధ్రజ్యోతి): పులివెందులలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌కు పులివెందుల నియోజ కవర్గ టీడీపీ ఇన్‌చార్జి బీటెక్ రవి విన్నవించారు. సోమవారం మంత్రి లోకేశ్‌ను బీటెక్ రవి కలిశారు. ఈసందర్భంగా గత వైసీపీ ప్రభుత్వ హయాంలో చేపట్టిన పనులు అస్తవ్యస్తంగా ఉన్నాయన్నారు. రోడ్లు, డ్రైనేజీని నాశిరకరంగా చేశారన్నారు. ఇందుకు మంత్రి స్పందిస్తూ త్వరితగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చినట్లు బీటెక్ రవి తెలిపారు.

## రేపు ఏపీటీఎఫ్ ధర్నా

కడప ఎడ్యుకేషన్, మే 12 (ఆంధ్రజ్యోతి): విద్యారంగంలో సంస్కరణ పేరుతో ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం తీవ్రనష్టం కలిగించే నిర్ణయాలు తీసుకుంటున్నందున వాటిని పరిరక్షించుకోవడానికి ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీ విజయవాడ ధర్నా చౌక్‌లో రాష్ట్రవ్యాప్త ధర్నా చేయనున్నామని ఏపీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యామ్‌సుందర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఏపీటీఎఫ్ కార్యాలయంలో ముఖ్యకార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ధర్నా కార్యక్రమానికి ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఖాదర్ బాష, శ్రీనివాసరెడ్డి, జిల్లా కార్యదర్శులు మునివర్ధన్ కుమార్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.


**బోర్ పాయింట్ చూడబడును**

జై గురుదత్త, కె.వి.రమణ, M.Sc., (Geologist) భూగర్భజల పరిశోధన, బోర్ పాయింట్ చూడబడును. సెల్ నెంబర్ : 63023 28007

Ajc-233881

**WANTED LECTURER**

ఒకేషనల్ జూనియర్ కాలేజ్ కడప టౌన్ నందు వర్క్ చేయుటకు అనుభవం కలిగిన వారు కావలెను. Computer Lecturer : Qualification : B.Tech.(C.S.E.), M.C.A., English Lecturer : Qualification : M.A. English (Female), Nursing : Qualification : B.Sc. Nursing (Female), Cont.: 62815 10785, 63004 32822

Ajc-233405

**బంగారం కొనబడును**

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డ్ పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర:7382114647.

AJA-237544

**WANTED TEACHERS**

Ist to 7th Classes All Subjects Physics, Biology. Iqra E.M.School, BIsmilla Nagar Cell : 96189 36089.

AJC-233401

**CHANGE OF NAME**

I MADHURA PAVITHRA (OLNAME) D.NO.93/139-264, SAIBABA NAGAR, INDIRA NAGAR, KADAPA,YSR DIST, AP. HERE CHANGE MY NAME AS SHAIK HASEENA (NEW NAME) W/O SHAIK KHALEEL BASHA. HENCEFORTH I MAY BE CALLED AS SHAIK HASEENA

Ajc-000

**LOSS OF PASSPORT**

I, BARKU SIMHA, S/O PRASAD POLI, R/o D.No. 7/1152-A-1, M.J. KUNTA, KADAPA, YSR District, A.P. have lost my holder of Indian Passport bearing No. G1689531 which was Issued to me by the Passport Officer, Kuwait. Date of Issue: 13.05.2007, Date of Expiry : 12.05.2012. while I am shifting house one place to another place at M.J. Kunta on 01.03.2025. If anybody found please contact above address.

Ajc-000

**యూనిట్ కార్యాలయం**
9985411183
9985411189

**పాఠకులకు ముఖ్య గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

**MUNICIPAL CORPORATION KADAPA**

"ap' e-procurement Tender Notice.
808536/ATO/MCK dt: 13.05.2025

| S. No. | Description | No. of works | Ecv. Rs. in Lakhs |
|---|---|---|---|
| 01. | Expression of Interest for 3rd Party Quality Control Assurance for Works in Kadapa Municipal Corporation | 01 | 0.00 |
| 02. | General Funds | 09 | 17.41 |
| | TOTAL:- | 10 | 17.41 |

| | Bid Document Download Start Date | Bid Document Download End Date | Bid Submission Closing Date & Time |
|---|---|---|---|
| 09 | 12/05/2025 04.30 PM | 15/05/2025 04.30 PM | 15/05/2025 04.35 PM |
| 01 | 12/05/2025 03.00 PM | 19/05/2025 03.00 PM | 19/05/2025 03.30 PM |

Further details can be seen at 'e' Procurement market place in www.apeprocurement.gov.in officer inviting bid, Commissioner, Municipal Corporation of Kadapa, A.P.

COMMISSIONER,
KADAPA MUNICIPAL CORPORATION,
YSR DISTRICT

## అమ్మరూపం విశ్వప్రగతి చిట్స్ : రమణయ్య


కేక్ కట్ చేస్తున్న తుంగా రమణయ్య, తుంగా వెంకటేష్

కడప సెవెన్‌రోడ్స్, మే 12 (ఆంధ్రజ్యోతి): కన్నతల్లి రూపం వంటిది విశ్వప్రగతి చిట్స్ అని ఆ చిట్‌ఫండ్స్ అధినేత తుంగా రమణయ్య తెలిపారు. కన్నతల్లి తన కడుపును మాడ్చుకుని బిడ్డల కడుపు నింపినట్లు విశ్వప్రగతి చిట్‌ఫండ్స్ బిడ్డల్లాంటి సభ్యుల ప్రగతిని కాంక్షిస్తోందన్నారు. కడప నగరం ఎన్‌జీఓ కాలనీ ఆర్టీసీ బస్టాండ్ రోడ్డులోని విశ్వప్రగతి చిట్‌ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో 12వ వార్షికోత్సవం సోమవారం ఉదయం 10 గంటలకు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో తుంగా రమణయ్య మాట్లాడుతూ ప్రజలకు నమ్మకం కలిగించి వారు దాచుకున్న డబ్బుకు భద్రత కల్పిస్తూ ప్రజల ఆదరాభిమానాలు పొందామన్నారు. 12వ సంవత్సరాలుగా దిగ్విజయంగా చిట్‌ఫండ్స్‌ను నడిపేందుకు సహకరించిన ఖాతాదారులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు. అంతకుముందు శ్రీ మహాగణపతి పూజను ఉదయం 9 గంటలకు విశ్వప్రగతి చిట్‌ఫండ్స్ మేనేజింగ్ డైరెక్టర్ తుంగా రమణయ్య, డైరెక్టర్ తుంగా వెంకటేష్ నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బి. హరిప్రసాద్, జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వికాస్ హరిక్రిష్ణ, ఎన్‌ఆర్‌ఐ ట్రస్ట్ ఛైర్మెన్ తోట క్రిష్ణ, అందూరు బాలక్రిష్ణారెడ్డి, అమరప్ప, జి.వి. రమణ, రంజిత్, ఉంగరాల విజయ్, శ్రీహరి ఐరన్‌మార్ట్ వి. శ్రీనివాస్, సుబ్బారెడ్డి, సుమంత్‌రెడ్డి, ఆకుతోట శంకరయ్య, ముత్యాల నరసింహులు, ముత్యాల సంపత్, కె. రాజేష్‌కుమార్, మేకల రాజమోహన్, కె.చెంగయ్య, వాసుదేవరెడ్డి, కొండయ్య, జమాల్‌రెడ్డి, రామ్‌ప్రసాద్‌రెడ్డి, తిరుమలయ్య, చిన్నబాబు, నవనీశ్వర్‌రెడ్డి, కోలా మల్లి, తిరుమల హాస్పిటల్స్ రాజానాయుడు, తుంగా కిరణ్, తుంగా సిద్ధు, తుంగా శ్రీను పాల్గొన్నారు.


SHRIRAM Finance

**రిజిస్టర్డ్ ఆఫీస్:** శ్రీ టవర్స్ ప్లాట్ నెం 14A, సౌత్ ఫేజ్,ఇండస్ట్రియల్ ఎస్టేట్ గిండి,చెన్నై-600032.
**నిర్వాహక కార్యాలయం:** 6వ అంతస్తు(లెవల్2),భవనం సంఖ్య 02,ఔరం క్యూ పార్క్, జనరల్4/1,TTC, థానే బేలాపూర్ రోడ్,ఘన్సోలి,నవీ ముంబై-400710.

**గోల్డ్ వేలం మరియు ఇన్విటేషన్ నోటీసు**

ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు గోల్డ్ ఆభరణాలు హామీ పై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL) నుండి పొందిన రుణముల యొక్క బకాయిలను తిరిగి చెల్లించవలసినదిగా నోటీసులు పంపడం జరిగినది. కానీ వారు తమ బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఈ హామీ పెట్టిన బంగారం ఆభరణాల యొక్క వేలం పాటను మేము దిగువ తెలిపిన తేదిన వేలం చేస్తాము. ఈ వేలములో కంపెనీకి రావలసిన సొమ్ము కన్నా ఎక్కువ సొమ్ము వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీతకు చెల్లించటం జరుగుతుంది. తక్కువ వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీత నుండి చట్టపరమైన చర్యలు ద్వారా వసూలు చేయడం జరుగుతుంది. SFL ఈ క్రింది ఖాతాలలో వేటినైనా వేలం నుండి తొలగించుటానికి మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదిని మార్చడానికి అధికారం కలిగి ఉంటుంది.

**వేలం వేయు తేది: 22.05.2025 వేలం వేయు చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,డోర్ నం.42-107-7&8, 1వ అంతస్తు ఓబుల్ రెడ్డి కాంప్లెక్స్, ఎన్.జి.ఓ. కాలనీ, జయనగర్ కాలనీ కడప-516002**

| లోన్ ఎకౌంట్ నం | ఖాతాదారు పేరు | లోన్ ఎకౌంట్ నం | ఖాతాదారు పేరు |
|---|---|---|---|
| VEMPAPJ2411300010 | BABJI SHAIK | VEMPAPJ2411180003 | BONAMSETTY GANGADHRA |
| CUDP4PJ2411280001 | AMBATI HARIPRASAD | VEMPAPJ2408190007 | BANGYAKU RAMAMOHAN |
| VEMPAPJ2411280004 | PULIVENDULA SHAIKRUKSANA | VEMPAPJ2408190010 | NADENDLA SHABANA |
| CUDP4PJ2411270001 | AMOORI CHINNA SUBBARAYUDU | CUDP4PJ2411140001 | AMOORI CHINNA SUBBARAYUDU |
| VEMPAPJ2411270003 | BABU PALAGIRI | VEMPAPJ2411140003 | GANGARAJU ROWTHU |
| CUDP4PJ2411230001 | AMOORI CHINNA SUBBARAYUDU | CUDP4PJ2411130005 | VALLURI YELLAIAH |
| VEMPAPJ2411210004 | SIVA PARVATHI KOYILAKUNTLA | VEMPAPJ2411130009 | SHAIK MAHAMMADGHOUSE |
| VEMPAPJ2411210008 | PETA ANJANEYULU | KZPETPJ2411110006 | Nune Sudharsahan |
| VEMPAPJ2411210009 | MALLEPALLI BADULLA | VEMPAPJ2408130002 | BUKKE ESWARAMMA |
| VEMPAPJ2408220001 | HANUMANTHA REDDY KATAIAHGARI | VEMPAPJ2408120006 | NALLAMEKALA RAMAKRISHNAPRATHAP |
| VEMPAPJ2408220002 | NANDYALA RAJA VARDHA REDD | VEMPAPJ2408080004 | KAMATAM HARI KUMAR REDDY |
| VEMPAPJ2408220015 | MADDURI LAKSHMIPRASANNA | VEMPAPJ2411020003 | SATISHKUMAR CHEPPALI |
| VEMPAPJ2411200004 | GANGADHARA GOTURU | VEMPAPJ2406130012 | ARAKATAVAMULA VENKATESH |
| VEMPAPJ2408200008 | MALLEPALLI NAGABHUSHANAM | | |

పైన ఉదహరించిన చిరునామాల వద్ద వేలం వేయడం జరుగుతుంది. **వేలం సమయం:11.00 AM** మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవడటానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు శ్రీ K.SURESH BABU ను సంప్రదించవచ్చు. సమయాభావముతో వేలము ఆ రోజు పూర్తి కానీ యెడల మరుసటిరోజు అదే నియమ నిబంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబంధించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిసాయి.

తేది: 13.05.2025 సం/- అధీకృత అధికారి
స్థలం : కడప శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

**వేలం వేయు తేది: 22.05.2025 వేలం వేయు చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,డోర్ నం. 3-537(పాతనం 93A) 1వ అంతస్తు,ఆంధ్రాబ్యాంక్,మెయిన్‌రోడ్,పులివెందుల,కడపజిల్లా-516390**

| లోన్ ఎకౌంట్ నం | ఖాతాదారు పేరు | లోన్ ఎకౌంట్ నం | ఖాతాదారు పేరు |
|---|---|---|---|
| PLVDLPJ2408290001 | SAKE NAGENDRA | PLVDLPJ2408020003 | AYESHA OTHURU |

పైన ఉదహరించిన చిరునామాల వద్ద వేలం వేయడం జరుగుతుంది. **వేలం సమయం:11.00 AM** మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవడటానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు శ్రీ K.SURESH BABU ను సంప్రదించవచ్చు. సమయాభావముతో వేలము ఆ రోజు పూర్తి కానీ యెడల మరుసటిరోజు అదే నియమ నిబంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబంధించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిసాయి.

తేది: 13.05.2025 సం/- అధీకృత అధికారి
స్థలం : పులివెందుల శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

**వేలం వేయు తేది: 22.05.2025 వేలం వేయు చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,డోర్ నం.4-1-796/1, 1వ అంతస్తు,పెట్రోల్‌బంక్ పక్కన,అంజనేయనగర్,నెల్లూరు రోడ్,బద్వేల్,కడపజిల్లా-516227**

| లోన్ ఎకౌంట్ నం | ఖాతాదారు పేరు | లోన్ ఎకౌంట్ నం | ఖాతాదారు పేరు |
|---|---|---|---|
| MYDKRPJ2411270001 | VENKASTESH NAIK | PRMLAPJ2411110002 | SRINIVASULA REDDY LAKKIREDDY |
| MYDKRPJ2408230003 | VANAM JAYARAMI REDDY | | |
| PRMLAPJ2408220006 | BOGOLU MASTANAMMA | BADVLPJ2411080004 | CHINTHAPALLI NAGAIAH |
| PRDTRPJ2411180001 | NALLAGONGU PRIYANKA | PRMLAPJ2411080001 | SRINIVASULA REDDY LAKKIREDDY |
| PRMLAPJ2408170013 | RAVI POKALA | | |
| PRDTRPJ2408160003 | KISHORE KUMAR REDDY YETTE | PRMLAPJ2411070001 | SRINIVASULA REDDY LAKKIREDDY |
| PRMLAPJ2411140007 | DUGGI REDDY BASIREDDY | PRMLAPJ2411040001 | THOTA MALA KONDAMMA |
| BADVLPJ2411080003 | CHINTHAPALLI ADILAKSHMI | PRMLAPJ2411040002 | THOTA MALA KONDAMMA |

పైన ఉదహరించిన చిరునామాల వద్ద వేలం వేయడం జరుగుతుంది. **వేలం సమయం:11.00 AM** మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవడటానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు శ్రీ **ఎస్. విజయ్ కుమార్** ను సంప్రదించవచ్చు. సమయాభావముతో వేలము ఆ రోజు పూర్తి కానీ యెడల మరుసటిరోజు అదే నియమ నిబంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబంధించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిసాయి.

తేది: 13.05.2025 సం/- అధీకృత అధికారి
స్థలం : బద్వేల్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

**వేలం వేయు తేది: 22.05.2025 వేలం వేయు చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,డోర్ నం.24-421, 1వ అంతస్తు,బ్యాంక్ మెయిన్ రోడ్ పక్కన,నాగిరెడ్డి కాంప్లెక్స్,జమ్మలమడుగు,కడపజిల్లా-516434**

| లోన్ ఎకౌంట్ నం | ఖాతాదారు పేరు | లోన్ ఎకౌంట్ నం | ఖాతాదారు పేరు |
|---|---|---|---|
| JMLMDPJ2411210006 | SALLA OBULAMMA | JMLMDPJ2411130002 | AMMANNA GARI GURU PRASAD |
| JMLMDPJ2411200002 | KASIBISI OBULESU | | |
| JMLMDPJ2411070002 | SANE BALAMUNISWAMI | JMLMDPJ2408030002 | NOSSAM KAMAL BEE |

పైన ఉదహరించిన చిరునామాల వద్ద వేలం వేయడం జరుగుతుంది. **వేలం సమయం:11.00 AM** మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవడటానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు శ్రీ K.SURESH BABU ను సంప్రదించవచ్చు. సమయాభావముతో వేలము ఆ రోజు పూర్తి కానీ యెడల మరుసటిరోజు అదే నియమ నిబంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబంధించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిసాయి.

తేది: 13.05.2025 సం/- అధీకృత అధికారి
స్థలం :జమ్మలమడుగు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్


# ఆధార్ సెంటరు లేక అవస్థలు..!

### నెలలకొద్దీ నిరీక్షణ ● ఇబ్బందుల్లో ప్రజలు

చెన్నూరు, మే 12 (ఆంధ్రజ్యోతి) : ప్రజా వ్యవస్థలో కీలకమైన ఆధార్‌కార్డు కొత్తగా పొందాలన్నా అందులో మార్పులు చేర్పులు చేసుకోవాలన్నా మండలం లో ఆధార్ సెంటరు లేక ఇబ్బందికర పరిస్థితులు తలెత్తుతున్నాయి. పక్క మండలాల్లో ఆధార్ మార్పులకు అవకాశం ఉన్నా చెన్నూరు మండలంలో మాత్రం ఆ పరిస్థితి కనిపించలేదు. చాలా నెలలుగా చెన్నూరులో ఈ అవకాశం ఉన్నా ఆ తరువాత మార్పులకు అక్షరాల చేర్పులకు అవకాశం లేకుండాపోయింది. ఫలితంగా మండల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఆధార్‌లో మార్పు చేసుకునేందుకు పక్క మండలాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. జిల్లా వ్యాప్తంగా ఈ అవకాశం కొన్ని చోట్ల మాత్రమే ఇవ్వడం, చెన్నూరు మండలానికి లేకపోవడంతో ప్రజలు తమ కార్డులో మార్పులు చేసుకునేందుకు అధికారులు ఎప్పుడు ఈ అవకాశం కల్పిస్తారని నెలల కొద్దీ నిరీక్షించే పరిస్థితి ఏర్పడింది. ఒకవేళ ఇతర మండలాలకు వెళితే అక్కడ మార్పులు చేర్పులు చేస్తారో లేదో అన్న అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు. పైగా ఈ వేసవిలో పక్క మండలాలకు వెళ్లాలన్నా ఇబ్బంది పడాల్సిన


ఆధార్‌సెంటర్ పనిచేయని సచివాలయం

పరిస్థితి వస్తుంది. అక్కడికి వెళ్లినా వారు మీ మండలాల్లో చేసుకోకుండా ఈ మండలాలకు ఎందుకు వచ్చారని ఎదురు ప్రశ్నిస్తారేమోనని బాధ వ్యక్తం చేస్తున్నారు. గతంలో మీసేవ కేంద్రాల్లో ఈ అవకాశం ఉన్నా చాలా నెలలుగా ఈ పరిస్థితి మార్పులకు అవకాశం లేకుండా పోయింది. మరో నెలలో పాఠశాలలు తెరవనున్న దృష్ట్యా కీలకమైన ఆధార్ కార్డులో మార్పులు చేసుకుంటే తప్ప అందులో పొరపాట్లు సర్దుకుంటే తప్ప ఉపయోగం ఉండదని ఆ తరువాత ఆధార్‌సెంటరు ఏర్పాటు చేసినా నిష్ప్రయోజనమే అని అంటున్నారు.

ఒక్క మీసేవా కేంద్రంలో కూడా అవకాశం లేదు

మండలంలో చెన్నూరుతో పాటు కొండపేట, రామనపల్లెలో మీసేవా కేంద్రాలున్నప్పటికీ ఆధార్ కార్డులో మార్పులు చేసుకునే అవకాశం లేకుండా పోయింది. పాఠశాలలో ముఖ్యంగా దూర ప్రాంత పాఠశాలలో చదివే విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాసేలోగా ఆధార్ కార్డులో ఏమైనా పొరపాట్లు ఉన్నా వాటిని సరిచేసుకోవాలి. ఆ తరువాత చేసుకోవాలన్నా అది పెద్ద తలనొప్పే. దానికి మరలా డబ్బు, సమయం వృధానే. ఆధార్‌లో ముఖ్యంగా పేర్ల మార్పు, అక్షరాల మార్పు, అడ్రస్, వయసులాంటివి కీలకంగా ఉంటాయి. ఎందుకంటే ఇప్పుడు ప్రతిదానికీ ఆధార్ కార్డునే కీలకంగా తీసుకుంటున్నారు. దేశ పౌరసత్వాన్ని తెలిపే ఒక్కగానొక్క ప్రధానమైనది ఆధార్ కార్డునే. ముఖ్యంగా ఇతర దేశాలకు బతుకుదెరువు నిమిత్తం వెళ్లే చాలా మంది ప్రజలు తమ పాస్‌పోర్టు చేయించుకోవాలన్నా ఉన్న ఆధార్‌కార్డులో కచ్చితంగా అన్ని వివరాలు ఉంటే తప్ప పని జరిగేలా లేదు. లేకపోతే ఇబ్బందులే. ఫలితంగా కొన్ని నెలలుగా ఈ పరిస్థితితో అటు విద్యార్థులు ఇటు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**గతంలో ఒకటి, రెండు కేంద్రాల్లో అవకాశమిచ్చాం**



చెన్నూరులో గతంలో ఒకటి రెండో సచివాల యాల్లో ఆధార్ కార్డులో మార్పులకు అవకాశం కల్పించాం. పైగా జాయింటు కలెక్టరు ద్వారా అన్ని గ్రామ పంచాయతీల్లో మొబైల్ ఆధార్ సెంటర్లు ఏర్పాటు చేయించి ప్రతి పదిరోజులకు ఒకమారు ఆయా గ్రామాల్లో ఉంటూ ఆధార్ కార్డుల్లో సవరణలు చేయించాం. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఈ విషయమై మండలాధ్యక్షుడు ఇతర అధికారులతో చర్చించాం. దీనిపై ఆధార్ సెంటరు ఏర్పాటు చేయాలని కలెక్టరుకు లెటరు పంపాం. ఆయన నుండి అనుమతి వస్తే ఇక్కడ ఆధార్ సెంటరు ఏర్పాటు చేస్తాం. ప్రస్తుతానికి సీకేదిన్నె, కడప నగరాల్లో ఈ అవకాశం ఉంది. ప్రజలు రోజూ కార్యాలయానికి వచ్చి అడుగు తున్నారు. వారికి ఏదో చెప్పి పంపుతున్నామని ఉన్నతాధికారులు సెంటరు ఏర్పాటు చేయించాలి. త్వరలో రావచ్చు.

**● సురేశ్‌బాబు, డిప్యూటీ ఎంపీడీవో**

## నగరపాలక సంస్థలో జరిగిన అవినీతిపై సిట్ వేయాలి

కడప మారుతీనగర్, మే 12 (ఆంధ్రజ్యోతి): కడప నగరపాలక సంస్థలో 2019 వ సంవత్సరం నుంచి 2024 వరకూ సాగిన అవినీతిపై సిట్ వేయాలని ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ కె. ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆ మేరకు ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సోమవారం స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ జాతీయ అధ్యక్షుడు అవ్వారు మల్లికార్జున, ఎరుకల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు పెనుగొండ పుల్లయ్య, హేతువాద సంఘం నాయకులు సీఆర్‌వీ ప్రసాద్, సీఎస్ ఆంజనేయులు, దళిత నాయకులు జేవీ రమణ, జనతాదళ్ నాయకులు వై.యం. ప్రతాపరెడ్డి, బీసీనాయకులు డి.ఎం. ఓబులేసుయాదవ్, కె. రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోండి


ఎస్పీకి వినతిపత్రం అందజేస్తున్న బీజేవైఎం నాయకులు

కడప మారుతీనగర్, మే 12 (ఆంధ్రజ్యోతి): ఆపరేషన్ సిందూర్ విషయంలో ప్రధాన మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బొమ్మన విజయ్ ప్రభుత్వాన్ని కోరారు. ఆ మేరకు భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఎస్పీ అశోక్ కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఎస్పీకి వినతి పత్రం అందించిన వారిలో బీజేవైఎం జాతీయ నాయకుడు బత్తల పవన్‌కుమార్, జిల్లా ప్రధానకార్యదర్శి సురేంద్ర, కార్యదర్శి చాగలమర్రి ఓబులేసు, ఉపాధ్యక్షులు ప్రవీణ్‌నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ ఎన్జీవో నగర కమిటీ ఏకగ్రీవం

కడప,కలెక్టరేట్, మే 12 (ఆంధ్రజ్యోతి): ఏపీ ఎన్జీవో ఉద్యోగ సంఘ నగర కమిటీ ఎన్నికలు సోమవారం ఏకగ్రీవం అయ్యాయి. నగర యూనిట్‌కు సంబంధించి 22 పోస్టులకు గానూ 22 మంది మాత్రమే నామినేషన్లు దాఖలు చేయడంతో ,పోటీలో ఎవ్వరు లేనందున నగర కమిటీని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలకు జిల్లా ఎన్జీఓ అధ్యక్షుడు శ్రీనివాసులు, బాలపుల్లయ్య ఎన్నికల అధికారులుగా,జిల్లా కార్యదర్శి రవికుమార్, పోలి రెడ్డి ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించారు.

**నూతన నగరకమిటీ కార్యవర్గం..:** ఎన్జీవో ఉద్యోగ సంఘ నగర కమిటీ అధ్యక్షుడుగా కంబం చిన్నయ్య,కార్యదర్శిగా శైలేశ్వరరెడ్డి, సహ అధ్యక్షుడుగా జె.శ్రీనివాసన్, కోశాధికారిగా ఆర్‌వీవి. నాగార్జున రావు, కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## గాడితప్పిన నగరపాలక పాలన : సీపీఐ

కడప సెవెన్ రోడ్స్, మే 12 (ఆంధ్రజ్యోతి): పాలకుల నిర్లక్ష్యం మూలంగా నగర పాలన పడకేస్తోందని, ప్రతి ఏటా 15శాతం ఆస్తి పన్నులను పెంచే జీఓ 198ను రద్దుచేయాలని, పన్నుల రూపంలో చెల్లించే కార్పొరేషన్ జనరల్ ఫండ్‌ను మహానాడు పెయింటింగ్ పనులకు టెండర్లు పిలవడం దారుణమని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర విమర్శించారు. కాగా సోమవారం కడప మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. అనంతరం కమిషనర్ మనోజ్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. సీపీఐ నగర కార్యదర్శి ఎన్. వెంకటశివ, సహాయ కార్యదర్శులు కేసి బాదుల్లా పాల్గొన్నారు.

## మురళీనాయక్‌కు నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు

కడప నాగరాజుపేట, మే 12 (ఆంధ్రజ్యోతి): యుద్ధంలో వీరమరణం పొందిన అగ్నివీర్ మురళీనాయక్‌కు అశ్రునివాళి అర్పించేందుకు మురళీనాయక్ ఊరు కల్లితండా గ్రామానికి కాంగ్రెస్‌నాయకులు తరలివెళ్లారు. కడప డీసీసీ అధ్యక్షురాలు విజయజ్యోతి, కడప డీసీసీ ఉపాధ్యక్షుడు సిరాజుద్దీన్, డీసీసీజనరల్ సెక్రటరీ సయ్యద్ గౌస్‌పీర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెళ్లి మురళీనాయక్ తల్లిదండ్రులని ఓదార్చారు. విజయజ్యోతి మురళీనాయక్ కుటుంబానికి రూ. 50వేలు నగదును అందించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల కోఆర్డినేటర్ ధ్రువకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పుత్తాను కలిసిన టీడీపీ నేతలు

చెన్నూరు, మే 12 (ఆంధ్రజ్యోతి) : మోకాళ్ల ఆపరేషన్ చేయించుకుని హైదరాబాదులో విశ్రాంతి తీసుకుంటున్న టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కమలాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి పుత్తా నరసింహారెడ్డిని సోమవారం మండల టీడీపీ నేతలు కలిసి ఆరోగ్య పరిస్థితి, యోగక్షేమాలు అడిగారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్సీసెల్ కార్యదర్శి చెన్నూరు రాంప్రసాద్, జిల్లా అధికార ప్రతినిధి తుమ్మూరు రామాంజనేయులు, నియోజకవర్గ అధ్యక్షుడు పుల్లగూర శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు గణపతి, అంజి తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు సేవాభావం కలిగి ఉండాలి

సీకేదిన్నె, మే 12 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు సేవాభావం కలిగి ఉండాలని ఏరువాక కేంద్రం సమన్వయకర్త డాక్టర్ అంకయ్యకుమార్ తెలిపారు. చింత కొమ్మదిన్నె మండలం తాడిగొట్ల గ్రామంలో సోమవారం తిరుపతి శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాల విద్యార్థుల వారం రోజుల ఎన్‌ఎస్‌ఎస్ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ లావణ్య , సర్పంచ్ సాలమ్మ, నాయకులు పాల్గొన్నారు. యుద్ధంలో అమరుడైన మురళీనాయక్ మృతికి సంతాపం ప్రకటించారు.

## వైభవంగా రామాపురం బ్రహ్మోత్సవాలు


హోమాలు చేస్తున్న దృశ్యం

కమలాపురం రూరల్, మే 12 (ఆంధ్రజ్యోతి) : రామాపురం బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం ప్రధాన దేవతామూర్తులకు పూజలు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం ఆలయ మాడవీధుల్లో మోక్ష నారాయణుడు గజవాహనంపై, వల్లి దేవసేన షణ్ముఖ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి శేషవాహనంపై విహరించారు.మాజీ ఎమ్మెల్యే పి.రవీంద్రనాథరెడ్డి విచ్చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు కాశీభట్ల సత్యసాయినాథశర్మ ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

## సూర్యప్రభవాహన సేవలో లక్ష్మీ నృసింహస్వామి


ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే

పెండ్లిమర్రి, మే 12 ఆంధ్రజ్యోతి):వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగాసోమవారం వెయ్యి నూతులకోన ఆలయం లో సూర్యప్రభవాహన సేవలో లక్ష్మీ నృసింహస్వామి భక్తులకు దర్శ నమిచ్చారు. ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి స్వామి,అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గరుడ సేవ, గ్రామోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. రాత్రికి సాం స్కృతిక,నాటక ప్రదర్శనలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాదవితరణ చేశారు

## అడ్వాన్స్ రూ.10వేలు ఇవ్వాల్సిందే

వేంపల్లె, మే 12 (ఆంధ్రజ్యోతి): వేంపల్లె పంచాయతీ పరిధిలో పనిచేస్తున్న పారిశుధ్య, తాగునీటి సరఫరా సిబ్బంది, గ్రీన్ అంబాసిడర్లకు రూ.10వేలు అడ్వాన్స్ ఇవ్వాల్సిందేనని పంచాయతీ కార్మికులు డిమాండ్ చేశారు. అందరికి అడ్వాన్స్ ఇచ్చే విషయమై కలెక్టరేట్‌లో ఉన్న జాబితా తెప్పించుకొని చేస్తామని ఇచ్చిన హామీ గురించి సోమవారం కార్మికులు పంచాయతీ కార్యాలయానికి వచ్చి జూనియర్ అసిస్టెంట్ హరికృష్ణను గట్టిగా నిలదీశారు.

## నర్సింగ్ సేవలు విలువకట్టలేనివి

కడప సెవెన్ రోడ్స్, మే 12 (ఆంధ్రజ్యోతి): నర్సులు చేసేసేవకు విలువ కట్టలేమని కడప ప్రభుత్వ మానసిక వ్యాధుల ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటరాముడు అన్నారు. సోమవారం అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా ఫ్లోరెన్స్ నైటింగేల్ చిత్రపటానికి నర్సులతో కలిసి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## విద్య ద్వారా సమాజంలో ఉన్నతస్థానం


ప్రతిభా పురస్కార ప్రదానంలో శ్రీనివాసరెడ్డి

కడప మారుతీనగర్, మే 12 (ఆంధ్రజ్యోతి): విద్య ద్వారా సమాజంలో ఉన్నతస్థానం దక్కుతుందని టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఆర్. శ్రీనివాసులురెడ్డి సూచించారు. ఆంధ్రప్రదేశ్ నూర్‌బాష్, దూదేకుల ముస్లిం సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గగ్గుటూరు చిన్నరాజా ఆధ్వర్యంలో 2024-25 సంవత్సరానికి గాను 10వ తరగతి, ఇంటర్ మీడియట్ విభాగాలలో ఉత్తమ మార్కులు సాధించిన దూదేకుల విద్యార్థులకు సోమవారం స్థానిక ఐఎంఏ హాలులో ప్రోత్సాహక బహుమతీ ప్రధాన కార్యక్రమం జరిగింది. ఇందులో జిల్లాలోని 50 మంది విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కె.పి. హుస్సేన్, జిల్లా అధ్యక్షుడు సుంకేసుల బాష, ప్రధానకార్యదర్శి కుళాయప్ప, గౌరవాధ్యక్షుడు బాబయ్య, కోశాధికారి ఎం.హుస్సేన్, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు కమాల్‌బాష, విశ్రాంత డీఐజీ స్టాంప్ డిపార్ట్‌మెంట్ సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.

## వేడుకగా త్యాగరాజస్వామి విగ్రహ ప్రతిష్ఠ

వేంపల్లె, మే 12 (ఆంధ్రజ్యోతి): వేంపల్లెలోని ఆర్టీసీ బస్టాండ్ పక్కన నాయీబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో త్యాగరాజ స్వామి ఆలయ నిర్మాణం జరిగింది. ఈ నెల 10వ తేదీన విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు ప్రారంభం కాగా ఆదివారం నూతన విగ్రహ గ్రామోత్సవం నిర్వహించారు. సోమవారం ఉదయం నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలతో విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించారు. ఆలయ ప్రతినిధులు వెంకటరత్నం, రామకృష్ణ, పెద్దరామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. తీర్థప్రసాదాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## వైభవం..వరదరాజస్వామి కల్యాణం



లింగాల, మే 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వెలిదండ్ల గ్రామం దేవరకోనలో సోమవారం శ్రీదేవి భూదేవి సమేత వరదరాజుల స్వామి వారి కల్యాణాన్ని గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం మొలకలపౌర్ణమి రోజున స్వామి వారి కళ్యాణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఎంపీ అవినాష్‌రెడ్డి పాల్గొని స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. భక్తులందరికీ సూర్యనారాయణరెడ్డి అన్నదానం ఏర్పాటుచేశారు.

## హజ్ కమిటీ ఛైర్మన్‌ను కలిసిన షేక్ మహబూబ్ బాష

పులివెందుల, మే 12 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ ఛైర్మన్ హుస్సేన్ బాషను రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ షేక్ మహబూబ్ బాష సోమవారం కలిశారు. బెంగళూరులో హజ్ భవనంలో ఆంధ్రప్రదేశ్ నుంచి హజ్ యాత్రకు వెళ్లనున్న ముస్లింల సదుపాయాల విషయమై మాట్లాడారు. కర్ణాటక మైనారిటీ,వక్ఫ్ బోర్డు మినిస్టర్ బీజే సమీర్ హమీద్‌ఖాన్, కర్ణాటక హజ్ కమిటీ ఛైర్మన్ జుల్ఫీకర్ అహమ్మద్ ఖాన్, మెంబర్ తన్వీర్ పీరా హష్మీ, మౌలానా అబ్దుల్ రషీద్‌లను వారి చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి హజ్ యాత్రకుల సౌకర్యాల గురించి మాట్లాడారు.

## పెండింగ్‌లో ఉన్న వేతనాలు ఇవ్వాలి : ఏఐటీయూసీ

కడప సెవెన్ రోడ్స్, మే 12 (ఆంధ్రజ్యోతి): కడప నగరపాలక సంస్థపరిధి ఆప్కాస్‌లో ఉన్న కార్మికులందరికీ ఏప్రిల్ నెల సంబంధించిన వేతనం మే 12 నాటికి కూడా అందలేదని తక్షణం అందేటట్లు చూడాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కేసి బాదుల్లా కోరారు. స్పందన కార్యక్రమంలో కమిషనర్ మనోజ్‌రెడ్డికి ఈ విషయంపై వినతిపత్రం అందించారు. ఏపీమున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.


ఆంధ్రజ్యోతి దినపత్రికలో...

ప్రారంభోత్సవం
జన్మదిన శుభాకాంక్షలు
ప్రమాణస్వీకారం
వివాహ మహోత్సవం
ఉద్యోగ విరమణ
విదేశీయానం
స్వదేశాగమనం

ఇప్పుడు ఆంధ్రజ్యోతి దినపత్రిక ద్వారా మీ ఆత్మీయులకు ప్రకటనలతో మరింత చేరువకండి, అందుకు మీ ప్రాంతంలోనే మా ప్రకటనల ప్రతినిధి అందు బాటులో ఉన్నారు సంప్రదించండి.

పొలిటికల్ యాడ్స్
షష్టిపూర్తి మహోత్సవం
సినిమా యాడ్స్
శ్రద్ధాంజలి
లీగల్ యాడ్స్
ప్రభుత్వ ప్రకటనలు
క్లాసిఫైడ్స్

ప్రకటనలపై జి.యస్.టి. 5% అదనం

యూనిట్ కార్యాలయం
సర్వే నెం. 137 & 138/3, చిన్నమాచుపల్లె చెన్నూరు మండలం, కడప.
Cell: 9985411183, 9985411193, 9985411189.

ప్రాంతీయ కార్యాలయాలు :
కడప: Cell : 99854 11192, 99854 10691, 99854 02134
కమలాపురం : 9985411183 ప్రొద్దుటూరు : 9985921354, పులివెందుల : 9985411183
జమ్మలమడుగు : 9985401296 మైదుకూరు : 7989603861 రాజంపేట : 9985411193
రాయచోటి: 9985411193 బద్వేలు: 9985921375 కోడూరు : 9985411193


# వైభవంగా మొలకల పౌర్ణమి వేడుకలు



పులివెందుల..మొలకలను తీసుకెళ్తున్న నల్లపురెడ్డిపల్లె ప్రజలు, వేములలో నిర్వహించిన మొలకల పున్నమిలో చిన్నారులు

పులివెందుల రూరల్, మే 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నల్లపురెడ్డిపల్లె గ్రామంలో సోమవారం మొలకల పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజలంతా మొలకలను చేతబట్టి ఊరేగించారు. ఊరేగింపులో కోలాటం అందరినీ ఆకట్టుకుంది. అనంతరం చంద్రగిరి ఆంజనేయస్వామి గుడి వద్ద మొలకలను దించి స్వామివారిని మొక్కుకున్నారు.

**వేముల..:** మండలంలోని దుగ్గన్నగారిపల్లె గ్రామంలో సోమవారం నిర్వహించిన మొలకల పున్నమి వేడుక విదేశీయులను కట్టుకుంది. ప్రకృతి వ్యవసాయ విధానంలో పంటలను సాగు చేస్తున్న మహిళా రైతులు అనుసరిస్తున్న పద్ధతులను సందర్శించడానికి వచ్చిన జర్మనీ దేశీయులు జూలీ తుమ్లక్, తిమ్ ఎక్కుమ్యాన్, డాక్టర్ చంద్రశేఖర్, బి.రాడార్‌లకు మహిళా రైతులు,మహిళలు ఘన స్వాగతం పలికారు. భారతీయ సంస్కృతితో హారతి ఇచ్చి కోలాటం, కళా నృత్యంతో స్వాగతించారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ జేసీ శివారెడ్డి, ఏడీఏ ప్రభాకర్‌రెడ్డి, డీపీఎం ప్రవీణ్‌కుమార్, అడిషనల్ డీపీఎం వసంతకుమారి, ఏపీఎం ఆంజనేయులు డాక్టర్ సందీప్, సోహెల్, ఎంటీ భాస్కర్‌రెడ్డి, సీసీఓ నాగేశ్వరి, సర్పంచు, తదితరులు పాల్గొన్నారు.

**వీరపునాయునిపల్లె..:** మండలంలోని సంగాలపల్లె గ్రామంలో శివకృష్ణ గోశాలలో మొలకల పౌర్ణమి ఉత్సవాలు గోశాల వ్యవస్థాపకుడు రాజశేఖర్‌రెడ్డి కుటుంబీకుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.కాగా అనిమెల గ్రామంలో కోరుకొండ వద్ద ఉన్న ఆలయంలో మొలకలపౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి.

## వైభవంగా నరసింహుడి తిరు కల్యాణం



బద్వేలు రూరల్, మే 12 (ఆంధ్రజ్యోతి) :మున్సిపల్ పరిధిలోని వల్లెరవారిపల్లెలో వెలసిన లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని స్వామివారికి తిరు కల్యాణం వైభవంగా నిర్వహించారు .ఈ సందర్భంగా మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కైంకర్యాన్ని గుర్రంపాటి వెంకటసుబ్బారెడ్డి కుటుంబ సభ్యులు నిర్వహించారు. పట్టణ గ్రామీణ ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో కల్యాణానికి హాజరై తిలకించారు.


## పబ్లిక్ నోటీస్

నా క్లైంటుదారులైన ప్రొద్దుటూరుకి చెందిన గంజికుంట నరేష్, తండ్రి జి.సూర్యనారాయణ, ఎస్.రెడ్డి సుధీర్, తండ్రి ఎస్.వెంకటరమణలు ప్రొద్దుటూరుకి చెందిన మిట్టా సురేష్ కుమార్ (విజయలక్ష్మి సెల్ పాయింట్), తండ్రి మిట్టా వెంకట సుబ్బారావు, ఇదే గ్రామానికి చెందిన కొప్పరపు గంగాధర్, తండ్రి కె.శ్రీనివాసులు, కొప్పరపు వెంకటసుబ్బమ్మ, భర్త కె.గంగాధర్‌లపై రాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు నందు I.P. No. 21/2025, I.A. No. 284/2025 దావా దాఖలు పర్చియున్నారు. సదరు కేసు నందు రాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారు I.A. No. 284/2025 దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిపైన Not to alienate ఉత్తర్వులు జారీ చేసియున్నారు. కావున దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తిని గురించి ఎవరైనా ఎటువంటి క్రయ విక్రయాలు కానీ, దానా విక్రయాలు కానీ, పేరు మార్పిడీలు గానీ జరపకూడదు. అట్లు జరిపిన అవి చెల్లనేరవు. అలా జరిపిన వారిపై కోర్టు నందు చట్టపరమైన చర్యలు తీసుకొనబడును.

**షెడ్యూలు**

కడప జిల్లా, ప్రొద్దుటూరు సబ్ డిస్ట్రిక్ట్, ప్రొద్దుటూరు మండలం, సోములవారిపల్లె పంచాయతీ, రామేశ్వరం గ్రామ పొలం, డి.నెం. 28/179-2 గల ఇల్లుకు చెందిన దిగువ వివరాలు

1) సర్వే నెం. 357లో 0.01 సెంట్లు, 2) సర్వే నెం. 358/Bలో 8 సెంట్లు, 3) సర్వే నెం. 358/B లోని 24 సెంట్ల 890 Sq. లింకులలో 0.01 సెంటు మరియు 520 చదరపు లింకులు.

పైన మూడు సర్వే నెంబరులోని 0.19 సెంట్లు మరియు 528 చలింకులలో 0.03 సెంట్లు మరియు 988 చదరపు లింకులు లేదా 0.016 హెక్టర్ల స్థలానికి దిశలు **తూర్పు** : సోమిశెట్టి పుల్లమ్మ ఇల్లు. **పడమర** : 30 లింకుల వెడల్పు గల జాయింట్ రస్తా, **ఉత్తరం** : ఇదే సర్వే నెంబరులోని ఎస్.చంద్రశేఖర్‌రెడ్డి గారి ఇల్లు, **దక్షిణం** : ఇదే సర్వే నెంబరులోని పుల్లగూర పద్మావతమ్మ, పుల్లగూర శ్రీనివాసుల స్థలం.

ఈ దిశలలో గల ఉత్తరం, దక్షిణం 44.31 లింకులు లేదా 8.913 మీటర్ల స్థలం అది తూర్పు పడమరగా 50 అడుగులు లేదా 15.100 మీటర్లు, ఉత్తర దక్షిణంలో 29 అడుగులు లేదా 8.910 మీటర్లు గల ఆర్‌సిసి మిద్దె ఇల్లు పైకప్పు, దారాలు, ద్వార బంధనాలు, కరెంట్ వైరులు, కరెంట్ మీటరు, కరెంట్ మీటర్ డిపాజిట్, నీటి కొళాయి, నీటి కొళాయి డిపాజిట్, మోటర్, అన్ని ఇజిమెంటరి హక్కులతో సహా మొత్తం స్థలం యొక్క విస్తీర్ణం = 193.02 Sq. Yards మొత్తం ఇల్లు విస్తీర్ణం = 1450 చదరపు అడుగులు

C.V.SURESH, C.V.JAYA LAKSHMI, C.V.RAVANTH
Advocates, Proddatur.


# శరవేగంగా ఓవర్ బ్రిడ్జి పనులు

- మరో నెలలో అందుబాటులోకి
- తీరనున్న ఎర్రగుంట్లవాసుల, ప్రయాణికుల కష్టాలు
- ఫలించిన 'ఆంధ్రజ్యోతి' కృషి



ఫుట్‌ఓవర్ బ్రిడ్జి నిర్మాణంలో క్రేన్‌తో పనులు చేస్తున్న దృశ్యం

ఎర్రగుంట్ల, మే 12(ఆంధ్రజ్యోతి): ఎర్రగుంట్లలో ఫుట్ ఓవర్ బ్రిడ్జి పొడిగింపు పనులు శరగవేగంగా జరుగుతున్నాయి. ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న ఈ బ్రిడ్జి పనులు ఒక నెలలో పూర్తిచేసుకుని అందుబాటులోకి రానున్నది. పెరుగుతున్న రైలు వేగానికి తగ్గట్టుగా ఎక్కడా ప్రమాదాలు జరగకూడదన్న రైల్వే నిబంధనలు అనుసరించి ఎర్రగుంట్లలో ట్రెస్‌పాస్ లేకుండా రైల్వేస్టేషన్ చుట్టూ ప్రహరీని నిర్మించారు. దీంతో రెండు ప్లాట్‌ఫాంలకు వెళ్లేందుకు ప్రొద్దుటూరు వైపు నుంచి రస్తా బంద్ అయ్యింది. అలాగే స్టేషన్ గ్రామాన్ని రెండుగా చీలుస్తూ నడిబొడ్డులో ఉండటంతో ఉత్తరం వైపు నుంచి దక్షిణం వైపునకు వచ్చేందుకు రస్తా పూర్తిగా బంద్ అయ్యింది. దీంతో ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు, ఆసుపత్రికి, పోస్టాఫీసు, ప్రొద్దుటూరుకు, బాలికల హైస్కూల్‌కు, వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడ్డాయి. అలాగే దక్షిణం వైపు ఉన్న ప్రభుత్వ కార్యాలయాలకు, జడ్పీహైస్కూల్స్, కాలేజిలు, ముద్దనూరు వైపు వెళ్లేందుకు తీవ్ర ఆటంకాలు ఏర్పడ్డాయి. రెండు ప్లాట్‌పాంల్లో ఎక్కడ దిగినా బయటికి రావాలంటే 1.8 కిలోమీటర్లు నడిచి రావాల్సి ఉండేది. రాత్రి పూట మహిళా ప్రయాణికులకు మరీ ఇబ్బందికరంగా ఉంది. ఈ ఫుట్ ఓవర్ బ్రిడ్జి అందుబాటులోకి వస్తే ఇబ్బందులు తొలుగుతాయి,

**రూ.58లక్షలతో నిర్మాణం:** ఫుట్ ఓవర్ బ్రిడ్జి పొడిగింపునకు రూ.58లక్షలతో టెండర్లు పిలిచారు. కడప చెందిన కంపెనీ ఈ పనులు దక్కించుకుని నిర్మాణ పనులు మొదులుపెట్టింది. నిర్ణీత కాలపరిధిలోనే దీన్ని పూర్తిచేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే ఐరన్‌కాలమ్స్‌తో కూడిన పనులు పూర్తిచేసుకుని ఎరెక్షన్ కూడా సోమవారం పూర్తిచేశారు. కింద భాగంలో మరికొంత ఎరె క్షన్ పూర్తి కావాల్సి వుంది. వెంటనే సిమెంటు కాంక్రీట్ పనులు కూడా పూర్తిచేసుకుని ఒక నెలలో దీన్ని అందుబాటులోకి తీసుకొస్తున్నారు.

**ప్రమాదాలకు అడ్డుకట్ట:** రెండు ఫ్లాట్‌ఫాంల నుంచి బయటికి రావాలంటే రెండు కిలోమీటర్లు లగేజిలతో, పిల్లలతో, వృద్ధులతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడేవారు. దీంతో ప్రహరీ ఎక్కి దిగేవారు. ఈ నేపథ్యంలో పక్కనే ఉన్న లోతైన డ్రైనేజీలో పడి ఒక ప్రయాణికుడు మరణించగా, మరో ఇద్దరు తీవ్రగాయలు పాలుకాగా, ఎంతో మంది స్వల్పగాయాలతో బయటపడ్డారు. వాటన్నింటిని ఒకే సమాధానంగా ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఉత్తరం వైపు పొడ గించడమే. అది త్వరలో పూర్తి కావస్తుండటంతో రైల్వే ప్రయాణికుల, ఎర్రగుంట్ల ప్రజల కష్టాలు తీరనున్నాయి.

**వృద్ధులు, దివ్యాంగులకు ఇబ్బందులే:** రైల్వే ప్రయాణికుల్లో వృద్ధులకు, దివ్యాంగులకు ఇప్పటి కి కష్టాలు తప్పవు. ఇక్కడ లిఫ్ట్ సిస్టం లేక పోవడంతో ముఖ్యంగా దివ్యాంగులు ఒకవట ఫ్లాట్‌ఫాం నుంచి రెండవ ఫ్లాట్‌ఫాంకు రావాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే వృద్ధుల పరిస్థితి కూడా ఇంతే. కేవలం వీల్‌చైర్ మాత్రమే ఆదుకుంటోంది. రెండు ఫ్లాట్‌ఫాంను అనుసంధానం చేసే పాత్‌వేలో గూడ్స్ రైళ్లు అడ్డంగా ఆగడంతో వీల్ ఛైర్ కూడా ఉపయోగ పడటంలేదు. దీంతో వారు నరకం చూస్తున్నారు.

**ఫలించిన 'ఆంధ్రజ్యోతి' కృషి:** రైల్వే ఫుట్‌ఓవర్ బ్రిడ్జి నిర్మాణం కోసం 'ఆంధ్రజ్యోతి' అనేక కథనా ల ద్వారా అధికారులను కదిలించింది. జీఎం, డీఆర్ఎంల దృష్టికి తీసుకెళ్లింది. అనేక సార్లు వందలాది మందితో సంతకాల సేకరణ కూడా చేసి అధికారులను కదిలించింది. చివరగా డీఆర్ఎం మనీష్ అగర్వాల్ స్పందించి ప్రతి పాదనలు పంపి, టెండర్లు పిలవడంతో పనులు వేగవంతమయ్యాయి.

## బ్రహ్మంగారిమఠాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా..

- జూన్‌లో మహా గురుకులాన్ని పునః ప్రారంభిస్తాం ● ఎమ్మెల్యే పుట్టా



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పుట్టా

బ్రహ్మంగారిమఠం, మే 12 (ఆంధ్రజ్యోతి) : బ్రహ్మంగారిమఠం మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతామని మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్ పేర్కొన్నారు. సోమవారం బ్రహ్మంగారిమఠం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల ఆవరణలో నూతనంగా ఇంటర్మీడియట్ కళాశాల భవనాన్ని రూ.కోటి32 లక్షల వ్యయంతో నిర్మించడానికి ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్రహ్మంగారిమఠం మండలంలో ప్రస్తుతానికి నవోదయ పాఠశాల నిర్మాణానికి 20 ఎకరాల భూమిని పరిశీలించామని, అలాగే గతంలో రూ.25 కోట్లతో మహా గురుకులాన్ని తోట్లపల్లె గ్రామంలో నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. అయితే ప్రస్తుతం చిన్న చిన్న మరమ్మతులు ఉండడంతో వాటిని కూడా ఇటీవల పరిశీలించి సంబంధిత కాంట్రాక్టరుకు పనులు చేయాలని తెలిపామన్నారు. 2025-26 విద్యాసంవత్సరానికి జూన్ మొదటి వారంలో విద్యార్థులు అడ్మిషన్లు చేయించి పాఠశాలను పునః ప్రారంభిస్తామని పేర్కొన్నారు. బ్రహ్మం గారిమఠం మండలంలో 700 ఎకరాలు ఉంటే 1500 ఎకరాలు ఆన్‌లైన్‌లో వివిధ వ్యక్తులపై చేయించుకున్నారన్నారు. ఆ విషయంపై జిల్లా కలెక్టరు దృష్టికి తీసుకెళ్లగా, కమిటీలను వేశామని, త్వరలోనే రికార్డులు పరిశీలించి అనర్హులను తొలగించి భూమిలేని నిరుపేదలకు పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, యువ నాయకుడు మల్లికార్జునరెడ్డి, శివాయాదవ్, సాంబశివారెడ్డి, మైదుకూరు యువత ఉపాధ్యక్షుడు ఈశ్వర్‌రెడ్డి, ఎస్ఆర్ శ్రీనివాసులరెడ్డి, పుట్ట ప్రభాకర్‌యాదవ్, ఉపాధ్యక్షుడు శీలం నరసింహగౌడ్, సర్పంచ్ నారాయణ, పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానం అభివృద్ధికి సహకరించండి



షాపు యజమానులతో మాట్లాడుతున్న ఫిట్‌పర్సన్ శంకరబాలాజీ

బ్రహ్మంగారిమఠం, మే 12 (ఆంధ్రజ్యోతి) : కాలజ్ఞానకర్త శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవస్థానం అభివృద్ధికి దుకాణాల యజమానులు సహకరించాలని ఫిట్‌పర్సన్ శంకరబాలాజీ దుకాణ యజమానులను కోరారు. సోమవారం దేవస్థానం ప్రాంగణంలో ఉన్నటువంటి దుకాణదారుల వద్దకు వెళ్లి త్వరలోనే దేవస్థానం ఆవరణలో ఉన్నటువంటి షాపులను తొలగించి వాటి స్థానంలో నూతనంగా భవనాల1ను నిర్మించడం జరుగుతుందని ఎవరి స్థానం వారికే ఇవ్వడం జరుగుతుందని షాపు యజమానులు అందరూ సహకరించి ముందుకు వచ్చి దేవస్థానం అభివృద్ధికి సహ కరించాలని ఆయన కోరారు.

## సమస్యల పరిష్కారమే ధ్యేయం

పోరుమామిళ్ల, మే 12 (ఆంధ్రజ్యోతి) : ప్రజా సమస్యల పరిష్కారమే తన ధ్యేయమని పోరుమామిళ్ల మేజరు పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ అన్నారు. సోమవారం ముస్లిం కోటవీధిలో పైపు లైను బ్లాక్ అయి నీటి సమస్య ఉండడంతో వెంటనే మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా పరిష్క రించేందుకు కృషి చేస్తామన్నారు.

## సమ్మెను జయప్రదం చేయండి

కొండాపురం, మే 12 (ఆంధ్రజ్యోతి): మండలంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఈ నెల 20న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని నాయకులు కోరారు. అందుకు సంబంధించిన కరపత్రాలను సోమవారం వారు విడుదల చేశారు. కార్మిక కోడ్స్ రద్దు చేయాలని, అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సమ్మె చేపట్టనున్నట్లు తెలిపారు. సీఐటీయూ నేతలు వరలక్ష్మి, పద్మావతి, అంగన్వాడీ వర్కర్లు రామతులసి, జ్యోతి, సులోచన పాల్గొన్నారు.

## మైనార్టీలు రుణాలకోసం దరఖాస్తు చేసుకోండి

చాపాడు, మే 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ముస్లిం మైనార్టీలు సబ్సిడీ రుణాలకోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో వీరకిశోర్ పేర్కొన్నారు. ప్రభుత్వం 2025-26 సంవత్సరానికి సంబంధించి మొత్తం 18 యూనిట్లు మంజూరు చేసిందన్నారు. ఒక్కో యూనిట్ రూ.2 లక్షల నుంచి రూ.8 లక్షల వరకు ఉందన్నారు. ప్రతి యూనిట్‌కు 50 శాతం సబ్సిడీ వర్తిస్తుందన్నారు. కిరాణా దుకాణాలు, ఆటోమొబైల్స్ దుకాణాలు, మెడికల్ షాపు వంటివి యూనిట్లు ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. ఆసక్తిగల నిరుద్యోగులు ఈనెల 20వ తేదీలోపు ఆన్‌లైన్ చేసుకోవాలని ఆయన కోరారు.

## భక్తిశ్రద్ధలతో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం



మైదుకూరు రూరల్ ,మే 12(ఆంధ్రజ్యోతి) :స్థానిక లక్ష్మీమాధవరాయస్వామి ఆలయంలో సోమవారం సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. .ప్రధాన పూజారి మాధవాచార్యుల వారి ఆధ్వర్యంలో భక్తులు జంటగా కూర్చొని సామూహిక వ్రతం చేశారు. అనంతరం అన్నవరం సత్యనారాయణ స్వామి ఆలయం నుంచి ప్రసాదాన్ని తెచ్చి పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో బండి సుబ్బారాయుడు,బండి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## పేదల నివాసాలను క్రమబద్ధీకరించాలి



పేదలనుద్దేశించి మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

బద్వేలు, మే 12 (ఆంధ్రజ్యోతి): పేదల నివాసాలను క్రమబద్ధీకరించాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. బద్వేలులోని పోరుమామిళ్ల బైపాస్ రోడ్డులోని భగత్‌సింగ్‌నగర్‌లో సీపీఐ శాఖ 3వ మహాసభ పడిగే వెంకటరమణ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. కార్యక్రమానికి ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన పేదలు గ్రామాలలో పనులు లేక ఉపాధి నిమిత్తం బద్వేలుకు వచ్చి స్థిర నివాసాలు ఏర్పాటు చేసుకుని ఆశ్రయం పొందుతున్నారన్నారు. వెంటనే ప్రభుత్వం చొరవ చూపి పేదల నివాసగృహాలను క్రమబద్ధీకరించాలని ఆయన కోరారు. కార్యకమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యు డు వీరశేఖర్, పట్టణ కార్యదర్శి బాలు, డీహెచ్‌పీఎస్ నాయకుడు పెంచలయ్య, మహిళా సమాఖ్య నాయకురాలు విజయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## కానపల్లిలో ఉపాధి హామీ పనులు ప్రారంభం



మట్టి తవ్వి కాల్వపనులు ప్రారంభించిన సర్పంచ్ శివచంద్రారెడ్డి

ప్రొద్దుటూరు రూరల్, మే 12 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని కానపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులను పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి ప్రారంభించారు. సోమవారం ఉపాధి హామీపనుల కింద గ్రామ పొలాల కాల్వ గట్టు పనులకు 120 మంది హాజరు కాగా సర్పంచ్, అధికారులు భూమిపూజ చేసి నిర్వహించి కాలువలో మట్టిని తవ్వి పనులను మొదలు పెట్టారు. సర్పంచ్ మాట్లాడుతూ కానపల్లి గ్రామంలో సుమారు 400 మంది జాబ్ కార్డులు కలిగిన కూలీలు ఉన్నారని పనులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామంలో పారిశుధ్య కార్మికులకు తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందించి గ్రామాన్ని ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధి ఏపీవో మహేశ్వరరెడ్డి, పంచాయతీ కార్యదర్శి రామ్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

## మంజూరైన హైస్కూల్‌ను కాపాడుకోవాలి

కలసపాడు, మే 12 (ఆంధ్రజ్యోతి): పాఠశాల పునర్వవస్థీకరణలో భాగంగా తెల్లపాడుకు మంజూరైన హైస్కూల్, మోడల్ ప్రైమరీ స్కూల్‌ను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని మండల విద్యాశాఖ అధికారి మస్తాన్‌వల్లి, ఎస్టీయుటిఎఫ్ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి రమణారెడ్డి తెలిపారు. గ్రామస్థులు, ఉద్యోగ, ఉపాధ్యాయులు, యువకులు, విద్యావంతులతో తెల్లపాడు రామాలయం వద్ద సోమవారం గ్రామసభ నిర్వహించారు. జిల్లాలో మారుమూల ప్రాంతమైన తెల్లపాడుకు హైస్కూల్ మంజూరు కావడం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ విషయాన్ని గమనించి తల్లిదండ్రులందరూ వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని సూచించారు. బడిఈడు పిల్లలందరిని బడిలో చేర్పించాలని గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. గ్రామానికి చెందిన దేవసాని మోహన్‌రెడ్డి మిత్రబృందం కొండపేట గ్రామం నుంచి వచ్చే విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు అందజేస్తామని తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కడప రమణారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, వివేకానంద ఫౌండేషన్ వ్యవస్థాపకులు రామకృష్ణారెడ్డి, ఎస్ఎమ్‌సీ చైర్మన్ భాస్కర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, గ్రామస్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, యువకులు పాల్గొన్నారు.

## ఘనంగా మొలకల పౌర్ణమి వేడుకలు



బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న ఏపీఐఐసీ మాజీ డైరెక్టర్ బుసిరెడ్డి గంగాధర్‌రెడ్డి

ఖాజీపేట, మే 12 (ఆంధ్రజ్యోతి): మొలకల పౌర్ణమి వేడుకల సందర్భంగా సుంకేసులలో వెలసిన వీరాంజనేయస్వామి తిరుణాళ్ల వైభవంగా నిర్వహించారు. పౌర్ణమి సందర్భంగా ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. అలాగే రెండెద్దుల పరుగుపందెంలో మొదటి బహుమతి ఇరగంరెడ్డి లక్ష్మిరెడ్డి, రెండవ బహుమతి నీలం సుబ్బరాయుడు, మూడవ బహుమతి హరిఖాదర్‌ఖాన్, 4వ బహుమతి కల్యాణ్ వృషభరాజములకు నగదు బహుమతి అందజేశారు. అలాగే న్యూ కేటగిరి విభాగంలో బండలాగుడు పోటీల్లో మొదటి బహుమతి రహమత్‌ఖాన్‌పల్లె లక్ష్మిరెడ్డి, రెండవ బహుమతి పుచ్చకాయల శేషాద్రిచౌదరి, మూడవ బహుమతి గవిరెడ్డి కొండాసురేఖ, 4వ బహుమతి రామ్‌చరణ్ నగదు బహుమతులను ఏపీఐఐసీ మాజీ డైరెక్టర్ బుసిరెడ్డి గంగాధర్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు నగదు బహుమతులను అందజేశారు.

## అడివయ్యస్వామికి ప్రత్యేక పూజలు

అట్లూరు, మే 12 (ఆంధ్రజ్యోతి): అట్లూరు మండలంలోని అట్లూరు క్రాస్ రోడ్డు వద్ద వెలసిన అడివయ్య స్వామికి పెంచల నరసింహస్వామి పౌర్ణమి సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోరికలు తీర్చే కొంగుబంగారంలా నమ్మి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీ. కాగా జిల్లా బీసీ సంఘం నాయకుడు బుర్రి రాజగోపాల్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# రోడ్డు విస్తరణ పనులతో ప్రజల పాట్లు



రోడ్డు పై కంకరవేయడంతో అవస్థలు పడుతున్న జనం

ముద్దనూరు మే12(ఆంధ్రజ్యోతి):ముద్దనూరు టౌన్‌లో రోడ్డు విస్తరణ పనులు మందకొడిగా సాగుతుండడంతో ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు. .అందులో భాగంగా డ్రైనేజీ కాల్వ, మంచినీటి పైపు లైను పనులు, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాల్సి ఉంది. ప్రస్తుతం కాల్వ, రోడ్డు .పనులు మందకోడిగా నడుస్తుండటంతో ప్రజలు ప్రమాద బారీన పడుతున్నారు.వివరాల్లోకి వెళితే...ముద్దనూరు టౌన్‌లో రూ.9కోట్ల నిధులతో నేషనల్ హైవే వారు రోడ్డు విస్తరణ పనులు చేస్తున్నారు. అందులో భాగంగా ముందుగా డ్రైనేజీ కాల్వ పనులు చేస్తున్నారు. రోడ్డుకు ఇరువైపుల దాదాపు 2 కిలోమీటర్లు కాల్వ పనులు చేయాల్సి ఉంది.ఒక పక్క మాత్రమే కాల్వ పనులు చేస్తున్నారు. దాదాపు మూడు నెలలు కావస్తున్న అర కిలో మీటరు కాల్వ పనులు చేశారు. అది కూడా అసంపూర్తిగా ఉంది. కాల్వ పక్కన పైపు లైను కోసం తీసిన గుంతలు పూడ్చలేని పరిస్థితులు ఉన్నాయి.పైపులు వేయక పోవడంతో గుంతలు అలాగే ఉన్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. నెలల తరబడి కాల్వ గుంత అలాగే ఉండటంతో దుకాణదారులు వ్యాపారాలు చేసుకోలేక, కొన్ని వీధులకు ప్రజలు వెళ్లలేని పరిస్థితులు నెలకొన్నాయి. కొంత మంది గుంత పై నుంచి దాటబోతు గుంతలో పడి ప్రమాదాలకు గురౌతున్నారు. కాల్వ పనులు పూర్తికాక ముందే ఆఘమేఘాల మీద రోడ్డు పనులు చేస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. 7 మీటర్లు ఉన్న రోడ్డును ఒకే సారి చేస్తున్నారు. రోడ్డు పై కంకర వేయడంతో వాహనదారులు, పాదాచారులు ఇబ్బందులు పడుతున్నారు. సందుల్లో నుంచి వెళదామన్నా గుంతలు తీశారని, ఒక్క పనికూడా సక్రమంగా చేయడంలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. సంబంధి త అధికారులు స్పందించి రోడ్డు పనులు సక్రమమైన పద్ధతిలో ప్రజలకు ఇబ్బంది కలుగకుండా చేయాలని కోరుతున్నారు.

## పహల్గాం ఉగ్రవాదులను భారత్‌కు అప్పగించాలి

పోరుమామిళ్ల, మే 12 (ఆంధ్రజ్యోతి) : పహల్గాం ఉగ్రవాదులను భారత ప్రభుత్వానికి అప్పజెప్పాలని సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ పేర్కొన్నారు. సోమవారం స్థానిక అంబేడ్కర్ భవన్‌లో జరిగిన మండల విస్తృత కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రదాడిని ప్రజలందరూ ఖండిస్తున్నారన్నారు. ఉగ్రవాదానికి మతం లేదని, దానిని కఠినంగా ఎదుర్కోవాలన్నారు. పాకిస్తాన్‌లోని పాలకులు ఆ దేశ ప్రజలను బుద్దాపక్కీర్లను చేసి ఆ దేశ సంపద యుద్ధానికి కత్తి దుయ్యాలని చూస్తుందని అక్కడి ప్రభుత్వం ఉగ్రవాద చేతుల్లోకీలుబొమ్మలుగా మారకపోతే పాలకులుగా ఉండలేని దుస్థితి నెలకొందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం ఐమడల కార్యదర్శి భైరవ ప్రసాద్, జిల్లా కమిటి సభ్యులు గౌషియాబేగం తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ భూములకు 15న వేలం

జమ్మలమడుగు, మే 12 (ఆంధ్రజ్యోతి): జమ్మలమడుగు మండలం మోరగుడి చెన్నకేశవస్వామి దేవస్థానానికి సంబంధించిన భూములకు ఈనెల 15వ తేదీ ఉదయం 11 గంటలకు బహిరంగ వేలంపాటలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. వేలంపాటలో పాల్గొనేవారు వెయ్యి రూపాయలు డిపాజిట్ చెల్లించి పాల్గొనవలెనని కార్యనిర్వహణ అధికారి విశ్వనాథరెడ్డి తెలిపారు. నిబంధనల ప్రకారం వేలంపాటలు నిర్వహించడం జరుగుతుందని, ఆసక్తిగల రైతులు వేలంపాటలో పాల్గొనవలెనని తెలిపారు.

## ఘనంగా హజరత్ ఖాజా ఉత్సవాలు

ఖాజీపేట, మే 12 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని అగ్రహారంలో వెలసిన హజరత్ ఖాజా సయ్యద్ నట్టర్‌షావలి ఉరుసు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. సోమవారం గంధం సందర్భంగా ఖాజీపేట సిద్దారం కదిరుల్లా ఇంటి నుంచి ప్రారంభం కావడంతోపాటు పూలచాందిని ఊరేగింపుగా దర్గాకు తీసుకెళ్లారు. రాత్రి గొప్ప ఖవ్వాలి నిర్వహించారు. మంగళవారం హిందువులు దర్గా వద్ద భారీ అన్నదానం చేపట్టనున్నారు.

## లలితాదేవికి సామూహిక కుంకుమార్చన

ప్రొద్దుటూరు టౌన్, మే 12 (ఆంధ్రజ్యోతి):స్థానిక పాత మార్కెట్‌లోని లలితాదేవి, రతనాల వెంకటేశ్వరస్వామి ఆలయంలో పౌర్ణమి సందర్భంగా లలితాదేవి అమ్మవారికి మహిళలు అమ్మవారికి సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. ఉదయం రతనాల వెంకటేశ్వరస్వామి, స్వామివారి చెల్లెలు లలితాదేవి అమ్మవారికి విశేష పూజలు నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించారు.

## నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

కాశినాయన మే12(ఆంధ్రజ్యోతి): వాహన చోదకులు రోడ్డు భద్రతా నిబంధనలు అతిక్రమించి వాహనాలు నడిపితే కఠినచర్యలు తప్పవని ఎస్ఐ యోగేంద్ర పేర్కొన్నారు.సోమవారం ఓబులాపురం మూడురోడ్ల కూడలిలో వాహనాల తనిఖీలు చేపట్టారు.నిబంధనలకు విరుద్దంగా వెలుతున్న పలువురు వాహనదారుల నుంచి జరిమానా వసూలు చేశారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాసులు,హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు,కానిస్టేబుల్ సుబ్బరాయుడు ఇతర పోలీసులు పాల్గొన్నారు.

## వదంతులను నమ్మకండి: సీఐ

బద్వేలుటౌన్, మే 12 (ఆంధ్రజ్యోతి) : సోషియల్ మీడియాలో వచ్చిన వదంతులను నమ్మవద్దని బద్వేలు సీఐ రాజగోపాల్ అన్నారు. సోమవారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియాలో యువకులపై దాడి చేసినట్లు పెట్టారని, అలాంటి వదంతులను నమ్మవద్దని ఆయన తెలిపారు.

## మురళీనాయక్ అమర్‌హై

ఎర్రగుంట్ల, మే 12(ఆంధ్రజ్యోతి): దేశం కోసం అశువులు బాసిన మురళీనాయక్‌ను దేశ ప్రజలు ఎన్నటికి గుర్తుపెట్టుకొంటారని ఆర్టీపీపీలో ఉద్యోగ కార్మికులు పేర్కొన్నారు. వీరమరణం పొందిన మురళీకి సోమవారం ఆర్టీపీపీలో ఘనంగా నివాళులర్పించారు. టీడీపీ ఇన్‌చార్జి సి.భూపేష్‌రెడ్డి ఆర్మీ జాతీయ పతాకాలతో మురళీ నాయక్ అమర్‌హై అంటూ నినాదాలు చేశారు.


SHRIRAM Finance

**రిజిస్టర్డ్ ఆఫీస్:** శ్రీ టవర్స్ ప్లాట్ నెం 14A, సౌత్ ఫేజ్,ఇండస్ట్రియల్ ఎస్టేట్ గిండి,చెన్నై-600032. **నిర్వాహక కార్యాలయం:** 6వ అంతస్తు(లెవల్2),భవనం సంఖ్య 02,బొరం ఖ్యా పార్క్, జనరల్4/1,TTC, దానే బేలాపూర్ రోడ్,మన్సోలి,నవీ ముంబై-400710.

**గోల్డ్ వేలం మరియు ఇన్విటేషన్ నోటీసు**

ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు గోల్డ్ ఆభరణాలు హామీ పై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (SFL) నుండి పొందిన రుణముల యొక్క బకాయిలను తిరిగి చెల్లించవలసినదిగా నోటీసులు పంపడం జరిగినది. కానీ వారు తమ బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు. ఈ హామీ పెట్టిన బంగారం ఆభరణాల యొక్క వేలం పాటను మేము దిగువ తెలిపిన తేదిన వేలం చేస్తాము. ఈ వేలములో కంపెనీకి రావలసిన సొమ్ము కన్నా ఎక్కువ సొమ్ము వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీతకు చెల్లించటం జరుగుతుంది. తక్కువ వచ్చిన యెడల ఆ మొత్తాన్ని రుణగ్రహీత నుండి చట్టపరమైన చర్యలు ద్వారా వసూలు చేయడం జరుగుతుంది. SFL ఈ క్రింది ఖాతాలలో వేటినైనా వేలం నుండి తొలగించటానికి మరియు ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం తేదిని మార్చడానికి అధికారం కలిగి ఉంటుంది.

వేలం వేయు తేది: 22.05.2025 వేలం వేయు చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,డోర్ నం.42-107-7&8, 1వ అంతస్తు ఓబుల్ రెడ్డి కాంప్లెక్స్, ఎన్.జి.ఓ కాలనీ, జయనగర్ కాలనీ కడప-516002

| లోన్ ఎకౌంట్ నం | ఖాతాదారు పేరు | లోన్ ఎకౌంట్ నం | ఖాతాదారు పేరు |
|---|---|---|---|
| VEMPAPJ2411300010 | BABJI SHAIK | VEMPAPJ2411180003 | BONAMSETTY GANGADHRA |
| CUDP4PJ2411280001 | AMBATI HARIPRASAD | VEMPAPJ2408190007 | BANGYAKU RAMAMOHAN |
| VEMPAPJ2411280004 | PULIVENDULA SHAIKRUKSANA | VEMPAPJ2408190010 | NADENDLA SHABANA |
| CUDP4PJ2411270001 | AMOORI CHINNA SUBBARAYUDU | CUDP4PJ2411140001 | AMOORI CHINNA SUBBARAYUDU |
| VEMPAPJ2411270003 | BABU PALAGIRI | VEMPAPJ2411140003 | GANGARAJU ROWTHU |
| CUDP4PJ2411230001 | AMOORI CHINNA SUBBARAYUDU | CUDP4PJ2411130005 | VALLURI YELLAIAH |
| VEMPAPJ2411210004 | SIVA PARVATHI KOYILAKUNTLA | VEMPAPJ2411130009 | SHAIK MAHAMMADGHOUSE |
| VEMPAPJ2411210008 | PETA ANJANEYULU | KZPETPJ2411110006 | Nune Sudharsahan |
| VEMPAPJ2411210009 | MALLEPALLI BADULLA | VEMPAPJ2408130002 | BUKKE ESWARAMMA |
| VEMPAPJ2408220001 | HANUMANTHA REDDY KATAIAHGARI | VEMPAPJ2408120006 | NALLAMEKALA RAMAKRISHNAPRATHAP |
| VEMPAPJ2408220002 | NANDYALA RAJA VARDHA REDD | VEMPAPJ2408080004 | KAMATAM HARI KUMAR REDDY |
| VEMPAPJ2408220015 | MADDURI LAKSHMIPRASANNA | VEMPAPJ2411020003 | SATISHKUMAR CHEPPALI |
| VEMPAPJ2411200004 | GANGADHARA GOTURU | VEMPAPJ2406130012 | ARAKATAVAMULA VENKATESH |
| VEMPAPJ2408200008 | MALLEPALLI NAGABHUSHANAM | | |

పైన ఉదహరించిన చిరునామాల వద్ద వేలం వేయడం జరుగుతుంది. **వేలం సమయం:11.00 AM** మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవడానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు శ్రీ K.SURESH BABU ను సంప్రదించవచ్చు. సమయాభావముతో వేలము ఆ రోజు పూర్తి కానీ యెడల మరుసటిరోజు అదే నియమ నిబంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబంధించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిసాయి.

తేది: 13.05.2025 సం/- అధీకృత అధికారి
స్థలం : కడప శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

వేలం వేయు తేది: 22.05.2025 వేలం వేయు చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,డోర్ నం. 3-537(పాతనం 93A) 1వ అంతస్తు,ఆంధ్రాబ్యాంక్,మెయిన్‌రోడ్,పులివెందుల,కడపజిల్లా-516390

| లోన్ ఎకౌంట్ నం | ఖాతాదారు పేరు | లోన్ ఎకౌంట్ నం | ఖాతాదారు పేరు |
|---|---|---|---|
| PLVDLPJ2408290001 | SAKE NAGENDRA | PLVDLPJ2408020003 | AYESHA OTHURU |

పైన ఉదహరించిన చిరునామాల వద్ద వేలం వేయడం జరుగుతుంది. **వేలం సమయం: 11.00 AM** మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవడానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు శ్రీ K.SURESH BABU ను సంప్రదించవచ్చు. సమయాభావముతో వేలము ఆ రోజు పూర్తి కానీ యెడల మరుసటిరోజు అదే నియమ నిబంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబంధించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిసాయి.

తేది: 13.05.2025 సం/- అధీకృత అధికారి
స్థలం : పులివెందుల శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

వేలం వేయు తేది: 22.05.2025 వేలం వేయు చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,డోర్ నం.4-1-796/1, 1వ అంతస్తు,పెట్రోల్‌బంక్ పక్కన,అంజనేయనగర్,నెల్లూరు రోడ్,బద్వేల్,కడపజిల్లా-516227

| లోన్ ఎకౌంట్ నం | ఖాతాదారు పేరు | లోన్ ఎకౌంట్ నం | ఖాతాదారు పేరు |
|---|---|---|---|
| MYDKRPJ2411270001 | VENKASTESH NAIK | PRMLAPJ2411110002 | SRINIVASULA REDDY LAKKIREDDY |
| MYDKRPJ2408230003 | VANAM JAYARAMI REDDY | BADVLPJ2411080004 | CHINTHAPALLI NAGAIAH |
| PRMLAPJ2408220006 | BOGOLU MASTANAMMA | PRMLAPJ2411080001 | SRINIVASULA REDDY LAKKIREDDY |
| PRDTRPJ2411180001 | NALLAGONGU PRIYANKA | PRMLAPJ2411070001 | SRINIVASULA REDDY LAKKIREDDY |
| PRMLAPJ2408170013 | RAVI POKALA | PRMLAPJ2411040001 | THOTA MALA KONDAMMA |
| PRDTRPJ2408160003 | KISHORE KUMAR REDDY YETTE | PRMLAPJ2411040002 | THOTA MALA KONDAMMA |
| PRMLAPJ2411140007 | DUGGI REDDY BASIREDDY | | |
| BADVLPJ2411080003 | CHINTHAPALLI ADILAKSHMI | | |

పైన ఉదహరించిన చిరునామాల వద్ద వేలం వేయడం జరుగుతుంది. **వేలం సమయం:11.00 AM** మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవడానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు శ్రీ ఎస్. విజయ్ కుమార్ ను సంప్రదించవచ్చు. సమయాభావముతో వేలము ఆ రోజు పూర్తి కానీ యెడల మరుసటిరోజు అదే నియమ నిబంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబంధించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిసాయి.

తేది: 13.05.2025 సం/- అధీకృత అధికారి
స్థలం : బద్వేల్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

వేలం వేయు తేది: 22.05.2025 వేలం వేయు చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్,డోర్ నం.24-421, 1వ అంతస్తు,బ్యాంక్ మెయిన్ రోడ్ పక్కన,నాగిరెడ్డి కాంప్లెక్స్,జమ్మలమడుగు,కడపజిల్లా-516434

| లోన్ ఎకౌంట్ నం | ఖాతాదారు పేరు | లోన్ ఎకౌంట్ నం | ఖాతాదారు పేరు |
|---|---|---|---|
| JMLMDPJ2411210006 | SALLA OBULAMMA | JMLMDPJ2411130002 | AMMANNA GARI GURU PRASAD |
| JMLMDPJ2411200002 | KASIBISI OBULESU | JMLMDPJ2408030002 | NOSSAM KAMAL BEE |
| JMLMDPJ2411070002 | SANE BALAMUNISWAMI | | |

పైన ఉదహరించిన చిరునామాల వద్ద వేలం వేయడం జరుగుతుంది. **వేలం సమయం: 11.00 AM** మరింత సమాచారం కోసం, నిబంధనలు, షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి రిజిస్టర్ చేసుకోవడానికి, ఆసక్తిగల కొనుగోలుదారుడు శ్రీ K.SURESH BABU ను సంప్రదించవచ్చు. సమయాభావముతో వేలము ఆ రోజు పూర్తి కానీ యెడల మరుసటిరోజు అదే నియమ నిబంధనలకు లోబడి వేలము నిర్వహించబడును. కస్టమర్ మరణించినట్లయితే, వేలంకు సంబంధించిన అన్ని షరతులు అతని/ఆమె చట్టపరమైన వారసులకు వర్తిసాయి.

తేది: 13.05.2025 సం/- అధీకృత అధికారి
స్థలం :జమ్మలమడుగు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్